Rni Title Code No. TELTEL02115

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

సంపుటి : 1 సంచిక : 185 మేడ్చల్ మల్కాజ్‌గిరి 26 జూలై 2023 బుధవారం పేజీలు : 4

## ఉత్తర భారతావనిని వణికిస్తున్న చలిగాలులు

న్యూఢిల్లీ: ఉత్తర భారతదేశంలో మంగళవారం తీవ్ర చలిగాలులు వీస్తుండటంతో భారత వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో మంగళవారం దట్టమైన పొగమంచు కమ్ముకుంది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లోని పలు ప్రాంతాల్లో చలిగాలులు వీస్తున్నాయని ఐఎండీ తెలిపింది.చలి గాలులు బీహార్‌ను తాకడంతో గయ నగరంలో మంగళవారం ఉష్ణోగ్రత 3.7డిగ్రీల సెల్సియస్ కు తగ్గింది. చలి గాలుల ప్రభావం వల్ల రాబోయే 72 గంటలపాటు బీహార్ రాష్ట్రంలో దట్టమైన పొగమంచు కమ్ముకుంది. పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, జమ్మూ, కాశ్మీర్, లడఖ్, గిల్గిత్-బాల్టిస్తాన్,ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్, పశ్చిమ రాజస్థాన్‌తో సహా పలు ప్రదేశాల్లో దట్టమైన పొగమంచు ఏర్పడిందని వాతావరణ శాఖ తెలిపింది.

# అధికార పార్టీలో కొత్త ట్రెండ్..



## మా ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వొద్దంటూ

# అధిష్టానానికి అల్టిమేటం!!

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంటే ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అనేక నియోజకవర్గాలలో ఎమ్మెల్యేల తీరుపై సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. వచ్చే ఎన్నికలలో మా ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వద్దు అంటూ అధికార బీఆర్ఎస్ పార్టీ నేతలు అధిష్టానానికి ఫిర్యాదులు చేస్తూ కొత్త ట్రెండ్ ను సృష్టిస్తున్నారు. ఉదాహరణకు ఉమ్మడి వరంగల్ జిల్లా చూసుకుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ కు టికెట్ ఇవ్వద్దని ఇప్పటికీ సొంతపార్టీ నేతలు ఇటీవల కేటీఆర్ పర్యటనలో తమ గోడు వెళ్లబోసుకున్నారని సమాచారం. నన్నపునేని నరేందర్ కు తప్ప ఎవరికి టికెట్ ఇచ్చినా అందరం సహకరిస్తామని గెలిచేలా చూస్తామని కానీ నన్నపునేని నరేందర్ కు టికెట్ ఇస్తే మాత్రం తాము సహకరించేది లేదని తేల్చి చెప్పినట్లు సమాచారం. ఇదిలా ఉంటే వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ కు వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇవ్వొద్దు అంటూ నియోజకవర్గానికి చెందిన కీలక నేతలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆరూరి రమేష్ సొంత పార్టీ నేతల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ఉద్యమకారులను అవమానిస్తున్నారని, ఇటీవల సర్పంచులను దుర్భాషలాడిన ఆడియో రికార్డ్ సైతం వైరల్ గా మారిన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఆరూరి రమేష్ కు టికెట్ ఇవ్వకుండా అధిష్టానం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లాలని కోరారు. డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా రైతుబంధు సమన్వయకర్త లలిత యాదవ్ తో పాటు, పలువురు కార్పొరేటర్లు, కీలక నాయకులు రమేష్ కు టికెట్ ఇవ్వద్దని మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. తెలంగాణా అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఆగస్టులో: కేసీఆర్ సర్కార్ కీలకనిర్ణయం!! ఇక మరో వైపు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పైన కూడా తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది.

బీఆర్ఎస్ పార్టీ నుండి తెలంగాణ ఉద్యమకారులను పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వర్గం సస్పెండ్ చేయాలి అనే వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలంటూ ఇటీవల ధర్మారం జంక్షన్లో ఉద్యమకారులు ఆందోళన నిర్వహించారు. చల్లా ధర్మారెడ్డి పైన కూడా సొంత పార్టీ నేతలు తీవ్ర అసహనంతో ఉన్నారు. ఆయనకు సైతం టికెట్ ఇవ్వద్దు అన్న డిమాండ్ వినిపిస్తుంది. వరంగల్ జిల్లా మాత్రమే కాకుండా, కోదాడ, భోధన్ ఇలా రాష్ట్రవ్యాప్తంగా అనేక చోట్ల మా ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వద్దు అంటూ బీఆర్ఎస్ పార్టీ నేతల నుంచి అధిష్టానానికి విజ్ఞప్తులు వెల్లువగా మారుతున్నాయి.



## భూములపై కేసీఆర్ కన్నేశారు..

### ప్రశ్నించినా.. అడుకున్నా సహించరంటూ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విమర్శలు గుప్పించారు. "ముఖ్యమంత్రి కేసీఆర్ అబద్ధాలు తప్ప.. నిజాలు చెప్పటం లేదు. కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన గెస్ట్ లెక్చరర్స్ హా మీ నెరవేరలేదు. హైకోర్టు తీర్పును కూడా ముఖ్యమంత్రి అపహాస్యం చేశారు. సెలవులు వస్తే గెస్ట్ లెక్చరర్స్‌కు జీతాలు రావటం లేదు. గెస్ట్ లెక్చరర్స్ అరె స్టను తీవ్రంగా ఖండిస్తున్నాను. అరెస్ట్ చేసిన గెస్ట్ లెక్చరర్స్‌ను తక్షణమే వి డుదల చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు 12 నెలల జీతాలు ఇవ్వాలి. కేసీఆర్‌ను ప్రశ్నించినా.. అడుకున్నా సహించరు. దేశ ప్రధాని కార్మికుల కాళ్లు కడుగుతుంటే.. కేసీఆర్ కార్మికులను ఉద్యోగాల నుంచి తీసివేశారు. ఆర్టీసీ సమ్మె చేస్తే అశ్వద్ధామరెడ్డిని ఉద్యోగంలో నుంచి తొలగించాలని ఆదేశించారు. కేసీఆర్ భూములపై కన్నేశారు." అని ఈటల సంచలన ఆరోపణలు చేశారు. "వీఆర్ఏలు సమ్మె చేస్తే ఉక్కుపాదం మోపారు. ఇప్పుడు వీఆర్ఏ సమస్యను నిర్వీర్యం చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులకు ప్రోహిబిషన్ పీరియడ్ మూడేళ్లు పెట్టిన కేసీఆర్ మరో సంవత్సరం పెంచి నాలుగేళ్లు చేయడం దుర్మార్గం. ఇప్పటికీ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్య పరిష్కారం కాలేదు. తెలంగాణ ప్రజలు ప్రేమకు లోంగుతారు తప్పితే దబాయింపులకు లొంగరు. ఉద్యోగులను పెట్టిన హింసకు ప్రతీకారం తీర్చుకుంటారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు ఇస్తే వచ్చే పంట కన్నా కరెంట్ బిల్లు ఎక్కువని నిపుణులు చెబుతున్నారు. కౌలు రైతుల సమస్యలపై కేసీఆర్ సమాధానం చెప్పాలి. రైతు బంధు పేరుతో అన్ని సబ్సిడీలను ఎత్తి వేశారు.పందిరి వ్యవసాయం, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఎక్కడైనా పంట పండుతుందా కేసీఆర్ చెప్పాలి." అని బీజేపీ సీనియర్ నేత ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

## ఎంఎల్ఏలు చేయిదాటి పోకుండా...

# నేతలపై కేసీఆర్ ఫుల్ ఫోకస్?



హైదరాబాద్ : ఎన్నికలు దగ్గరకు వస్తున్న నేపథ్యంలో కేసీయార్లో టెన్షన్ పెరుగుతున్నట్లే ఉంది. కారణం ఏమిటంటే టికెట్లు రావని నిర్ధారణ చేసుకున్న ఎంఎల్ఏలు నేతల్లో ఎంతమంది పార్టీలోనే ఉంటారు ? ఎంతమంది పార్టీకి గుడ్ బై చెప్పబోతున్నారనే విషయం టెన్షన్ పెంచేస్తోందట. రాబోయే ఎన్నికలు కేసీయార్ కు చాలా కీలకం. కారణం ఏమిటంటే జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించాలని కేసీయార్ చాలా గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో పదిమందితో కలిసి తిరగటం వేరు తన మాట నెగ్గించుకోవటం వేరు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్రవేయాలంటే కేసీయార్ తెలంగాణాలో గెలిచితీరాలి. హ్యాట్రిక్క కొట్టడమే కాకుండా అత్యధికంగా పార్లమెంటు సీట్లను గెలుచుకోవాలి. ఢిల్లీ రాజకీయాల్లో చక్రంతిప్పాలంటే చేతిలో ఎన్ని పార్లమెంటు సీట్లున్నాయి అన్నదే కీలకం. రాష్ట్రంలో అధికారంలో ఉన్నంత మాత్రాన జాతీయరాజకీయాల్లో కీలకపాత్ర పోషించటం సాధ్యం కాదు. ఇపుడు మమతా బెనర్జీ స్టాలిన్ జగన్ లాంటి వాళ్ళకు కేంద్రంలో ప్రాధాన్యత లభిస్తోందంటే వాళ్ళచేతిలో ఉన్న ఎంపీ సీట్లే కీలకం. షెడ్యూల్ ఎన్నికలు తెలంగాణాలో మరో ఆరునెలల్లో జరగబోతున్నాయి. కాబట్టి పార్టీ నుండి జంపయ్యే వాళ్ళపై కేసీయార్ నిఘా పెట్టినట్లు సమాచారం. మంత్రులు ఎంఎల్ఏల గెలుపు అవకాశాలపై ఇప్పటికే కేసీయార్ అనేక సర్వేలు చేయించుకున్నారు. దాని ప్రకారమే ఎవరికి సీట్లు ఇవ్వాలి ? ఎవరికి ఇవ్వకూడదనే విషయంలో క్లారిటి వచ్చుంటుంది. దాని ప్రకారమే కేసీయార్ రేపటి ఎన్నికల్లో టికెట్లు కేటాయిస్తారు. అప్పుడు టికెట్లు రానివారు ఎదురు తిరిగినా లేదా ఇతర పార్టీల్లోకి జంప్ చేసినా బీఆర్ఎస్ కు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముంది. అందుకనే అలాంటి వాళ్ళని గుర్తించి ఇప్పటినుండే బుజ్జగించే పని పెట్టుకున్నట్లు పార్టీలో టాక్ మొదలైంది. టికెట్లు రాకపోయినా అసంతృప్తులెవరు పార్టీ వదిలి వెళ్ళకుండా చూడటం కోసమే అనుమానితులపై నిఘా పెట్టారట. అసంతృప్తుల విషయంలో జాగ్రత్తలు తీసుకుంటున్నారు కానీ కేసీయార్ ప్లాన్ ఎంతవరకు వర్కవుటవుతుందో అనుమానమే. ఎందుకంటే ఎవరి జాగ్రత్తలు వాళ్ళు తీసుకుంటారు కాబట్టి ఎవరి ప్లాన్లు వాళ్ళకుంటాయి. చూద్దాం చివరకు ఏమవుతుందో.

## తెలంగాణ వ్యాప్తంగా...

# దంచి కొట్టిన వాన



హైదరాబాద్ : అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపిలేని వానలతో అనేక ప్రాంతాల్లో జనజీవనం స్తంభించింది. ముఖ్యంగా ఉత్తర ఉత్తర తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు, కుంటలు మత్తడి దుంకుతున్నాయి. పలు చోట్ల రోడ్లు తెగిపోయి ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలో పిడుగు పడి ఇల్లు ధ్వంసమైంది. మహబూబాబాద్ జిల్లా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వట్టి వాగు బ్రిడ్జి పైనుంచి వరద ప్రవహిస్తుండటంతో కేసముద్రం - గూడూరు మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

పాలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం వద్ద లోయర్ బ్రిడ్జి నుంచి నీరు ప్రవహిస్తుండడంతో పెద్ద ముప్పారం -దంతాలపల్లి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరంగల్ జిల్లాలో వాన దంచికొట్టింది. 1868 ఎంఎం వర్షం కురిసింది. భారీ వర్షాలతో ముంపు ప్రాంతాల్లోని కాలనీల్లోకి వరద నీరు చేరింది. వరద ఉధృతికి పలుచోట్ల రహదారులు దెబ్బతిన్నాయి. వరంగల్-ఖమ్మం రహదారిపై పంథిని సమీపంలో ప్రధాన రహదారిపై వరద ప్రవాహం కొసాగుతుండటంతో భారీ వాహనాలు మినహా రాకపోకలు బంద్ అయ్యాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గుట్టల నుంచి వచ్చే వరద నీరు ఒర్రే( కాలువ) నుంచి వెలిశాల చెరువులోకి వెళ్లి అక్కడి నుండి చలివాగులు కలవాల్సి ఉంది. కానీ వరదఎక్కువ కావడంతో పెద్దంపల్లి ఎస్సీ కాలనీతో పాటు పంగిడిపల్లి,ఆసిరెడ్డిపల్లి గ్రామాల్లోని ఇండ్లలోకి వరద నీరువచ్చి చేరింది. ఆసిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల అంగన్‌వాడీ కేంద్రంలోకి వరద నీరు చేరి వంట సామగ్రి తడిసిపోయింది. అధికారులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపడుతున్నారు.

**మరో మూడురోజులు అత్యంత భారీ వర్షాలు.. రెడ్ అలెర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ..! :** రాగల మూడు రోజుల్లో తెలంగాణవ్యాప్తంగా భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. రానున్న 24గంటల్లో అల్పపీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావం రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, వికారాబాద్‌లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. ఈమేరకు ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మంచిర్యాల, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే సూచనలున్నాయంటూ ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసిన వాతావరణశాఖ పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, భువనగిరిలో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు నిజామాబాద్, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని ఆయా జిల్లాలకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది.



మిగతా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది వాతావరణశాఖ. ఇదిలా ఉండగా.. ఇవాల్టి ఉదయం వరకు నిజామాబాద్, వరంగల్, జనగాం, హన్మకొండ, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, సిద్దిపేటతో పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాపాతం నమోదైంది.

# సంపాదకీయం

## పింఛన్లు అలవాటు చేశారుగా.. వీరికీ ఇవ్వండి మరి!!

ఉచితాలు అనుచితాలంటూ.. దేశవ్యాప్తంగా ఒక చర్చజరుగుతూనే ఉంది. కానీ ప్రాంతీయపార్టీలు మరోసారి అధికారంలోకి రావాలని అనుకుంటున్న పార్టీలు మాత్రం ఉచితాలే తమకు కలిసి వస్తున్నాయని ప్రకటిస్తున్నాయి. వాటినే నమ్ముకుని మళ్లీ మళ్లీ ఎన్నికలకు వెళ్తున్నాయి. ఈ క్రమంలోనే పింఛన్లు కూడా ఇస్తున్నారు. గతంలో రిటైరైన ఉద్యోగులకు మాత్రమే ఉండే పింఛన్లు.. తర్వాత వృద్ధులకు వితంతువులకు వచ్చాయి. దీనిని అర్థం చేసుకోవచ్చు. వృద్ధులకు పోషణ భారమైన నేపథ్యంలో వారిని ప్రభుత్వం ఆదుకోవడం మంచిదే. ఇక కుటుంబ బాధ్యతను నెత్తికెత్తుకోవాల్సిన స్థితిలో భర్త మరణించిన భార్యకు ఆసరా ఉండడం కూడా ప్రభుత్వం బాద్యతగా తీసుకుని పింఛన్లు ఇవ్వడం మంచి పరిణామమే. కానీ ఇక ఇక్కడ నుంచి విపరీత దోరణులు ముందుకు వచ్చాయి. ట్రాన్స్ జెండర్లకు వివిధ వృత్తి కళాకారులకు ఒంటరి మహిళలకు ఇలా.. సమాజంలోని ఇతర వర్గాలకు కూడాపింఛన్లను అమలు చేయడం ప్రారంభించారు. ఇదంతా కూడా ఆయా పార్టీలకు ఓటు బ్యాంకుగా మారుతుందనే ఉద్దేశంతోనే ఇలా చేశారనేది వాస్తవం. ఇప్పుడు ప్రభుత్వాలు అప్పులు చేసే పరిస్థితి వచ్చినా.. వాటిని తొలగించే సాహసం చేయలేని పరిస్థితి. ఇదిలావుంటే.. ఇప్పుడు మరోవర్గం తెరమీదికి వచ్చింది. తమకు కూడా పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. అంతేకాదు.. పింఛను ప్రకటిస్తేనే తాము ఎన్నికల్లో ఓటు వేస్తామని కూడా ప్రకటించింది. మరి ఇదేంటో చూద్దాం.. బట్టతల బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం 6000 పెన్షన్ అందజే యాలని బట్టతల బాధితుల సంఘ0 తెలంగాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. తాజాగా కోహెడలో బట్టతల బాధితుల సంఘం భేటీ అయి.. తమ సమస్యలపై చర్చించింది. బట్టతల సంఘం మొదటి అధ్యక్షులుగా వెల్ది బాలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ బట్టతల బాధితులకు రూ.6000 పింఛన్ ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. సమాజంలో బట్టతల బాధితులు ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్నామని మానసిక వికలాంగుల కింద బట్టతల బాధితులను పరిగణించి.. సంక్రాంతి పండుగ సందర్భంగా పండుగలోపు పెన్షన్ అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో బాధితుల జిల్లా సంఘం ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రగతిభవన్ ముట్టడి ఇస్తామని తెలిపారు. అంతేకాదు.. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బట్టతల వ్యక్తులతో కూడిన సంఘాలను ఏర్పాటు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తామని కూడా హెచ్చరించారు. ఇదీ.. సంగతి!!

# ఎగుమతి లేక పెరగని ధర



కరీంనగర్ :ఈ సంవత్సరం పత్తి పంట గతేడాదితో పోలిస్తే ఆశాజనకంగానే ఉంది.. రైతులు నాణ్యమైన దిగుబడులనే సాధించారు.. మంచి దిగుబడులు రావటంతో సంబరపడిన రైతులు అంతర్జాతీయ మార్కెట్ ఒడిదొడుకులతో పత్తి ధర పెరగకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.. పెట్టుబడి ఖర్చులు పెరిగిన నేపథ్యంలో గతేడాదిలా పత్తి ధర పెరిగి లాభపడతామనుకున్న రైతులు నిరాశకు గురవుతున్నారు.. వచ్చిన దిగుబడులను విపణిలో అమ్ముకోలేక ఇంట్లోనే నిల్వ చేసుకుంటున్నారు.. మరోవైపు కొనుగోలు చేసిన పత్తిని వ్యాపారులూ ఎగుమతులు లేక మిల్లుల్లోనే నిల్వ ఉంచుతున్నారు. దీంతో ఈ యేడు తమకు కూడా రూ.లక్షల్లో నష్టం వాటిల్లుతోందని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఈ సంవత్సరం ప్రారంభం నుంచి నేటి వరకు పత్తి క్వింటాలు గరిష్ఠ ధర రూ.7 వేల నుంచి రూ.8వేల పై చిలుకు పలుకుతోంది. దీంతో జమ్మికుంట మార్కెట్‌కు పత్తి నిల్వలను అంతంతమాత్రంగానే తీసుకొస్తున్నారు. డిసెంబరు చివరి వారం నుంచి క్వింటాలుకు ధర రూ.300 నుంచి పెరుగుకుంటూ రావటంతో రైతుల్లో కొంత సంతోషం నెలకొంది. బుధవారం విపణిలో పత్తి క్వింటాలు ధర రూ.8400 వరకు పలకటంతో పత్తి నిల్వలను మార్కెట్‌కు తరలించారు. సుమారు 60 ట్రాలీల వరకు పత్తిని తరలించారు. క్వింటాలు కనిష్ఠ ధర రూ.7,500లు కాగా.. గరిష్ఠంగా రూ.8300 మాత్రమే పలికింది. శుక్రవారం 57 ట్రాలీల వరకు రాగా రూ.8400లు గరిష్ఠ ధర పలికింది. గతేడాది ఇదే సమయంలో పత్తి క్వింటాలుకు గరిష్ఠ ధర రూ.10 వేల వరకు పలికింది. మార్చి, ఏప్రిల్ మాసాల్లో రూ.14 వేల నుంచి రూ.15 వేల వరకు రావడంతో ఈసారి రైతులు పోటీ పడి పత్తి పంట వేశారు. దిగుబడి పెరిగినా ధర రాకపోవడంతో రైతులు ఇళ్లలోనే నిలువ ఉంచుతున్నారు. గతేడాది మాదిరిగా మార్చి, ఏప్రిల్ మాసాల్లో ధర ఏమైనా పెరుగుతుందనే ఆశతో ఉన్నారు. మరోవైపు మార్కెట్‌కు తెచ్చిన పత్తి విషయంలో వ్యాపారుల మాయజాలం తమను దెబ్బతీస్తోందని వారు వాపోతున్నారు. పత్తిని చేతితో పరిశీలించి ధరను నిర్ణయిస్తున్నారని పేర్కొంటున్నారు. ఇల్లందకుంట మండలం రాచపల్లికి చెందిన రైతు ఆరెల్లి మల్లయ్యగౌడ్ మాట్లాడుతూ గతేడాది పత్తికి మంచి ధర రావడంతో ఈ యేడు కూడా అలాగే ఉంటుందని భావించగా పరిస్థితి భిన్నంగా ఉందన్నారు. క్వింటాలుకు రూ.10 వేలు దాటితే తప్ప గిట్టుబాటు కాదని, పెట్టుబడి ఖర్చులు గణనీయంగా పెరిగాయన్నారు. ఈసారి పత్తికి బదులు ఆయిల్‌పామ్ వేయాలనుకుంటున్నా అని చెప్పారు. పత్తి మిల్లు యజమాని బాలచంద్రతో మాట్లాడగా ప్రస్తుత సీజన్‌లో ఎగుమతులు దారుణంగా తగ్గాయని వాపోయారు. వారానికి రెండు మూడు లోడ్‌ల పత్తి బేళ్లు, గింజలు ఎగుమతి చేస్తున్నామన్నారు. పత్తి బేళ్లు తమిళనాడు, పత్తి గింజలు హర్యానా, పంజాబ్, జమ్ముకశ్మీర్‌కు ఎగుమతి చేస్తామని, పత్తి నిల్వలు పాకిస్తాన్, బంగ్లాదేశ్, చైనాకు ఎగుమతి అవుతాయని చెప్పారు. చైనా ప్రస్తుతం కరోనాతో విలవిలలాడుతోందని, దీంతో అక్కడికి ఎగుమతులు జరగడం లేదన్నాఏరు. గతంలో 134 బేళ్లు ఎగుమతి చేస్తే రూ.75 లక్షల నుంచి రూ.80 లక్షలు వచ్చేవి. ఇప్పుడు ఆ ధర సగానికి సగం రూ.43 లక్షలకు పడిపోయిందని చెప్పారు. దీంతో జిన్నింగ్ మిల్లులు కూడా 21 ఉండగా 8 మాత్రమే అవీ 25శాతం సామర్థ్యంతో పని చేస్తున్నాయని చెప్పారు. ఎగుమతులు ఆగడంతో ధరల్లో తేడానాణ్యమైన పత్తి మార్కెట్‌కు వస్తున్నా ధర తగ్గడానికి పలు కారణాలు ఉన్నాయి. ఇక్కడి నుంచి పత్తి పాకిస్తాన్, బంగ్లాదేశ్, చైనాకు ఎగుమతి అవుతుంది. చైనాలో కరోనా కారణంగా కొనుగోళ్లు నిలిచిపోయాయి. అటు పాకిస్తాన్‌తోపాటు బంగ్లాదేశ్‌లో డిమాండ్‌కు అనుగుణంగా పత్తి ఉత్పత్తి కావడంతో వారు దిగుమతి చేసుకోవడం లేదు. పత్తి ధరల్లో కోతను విధించినట్లు రైతులు ఫిర్యాదు చేస్తే వ్యాపారులపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం.రెడ్డి నాయక్, జమ్మికుంట మార్కెట్ కార్యదర్శి

# పునర్వ్యవస్థీకరించినా.. అమలు కాలేదు



సిరిసిల్ల : కాళేశ్వరం ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లా స్వరూపం మారింది. నీటిపారుదలశాఖ పరిపాలన, పర్యవేక్షణను సులభతరం చేసేందుకు ప్రభుత్వం 2021 జనవరిలో పునర్ వ్యవస్థీకరించి జలవనరులశాఖగా మార్చింది. చిన్న, మధ్య, భారీ నీటిపారుదల, ఎత్తిపోతలు అన్నీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చారు. ఇద్దరు ఈఎన్‌సీలు, ఒక సీఈ నియాకం జరిగింది. ఎల్‌ఎండీ సర్కిల్–2 ఈఎన్‌సీ పరిధిలో రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల, వేములవాడ రెండు డివిజన్లుగా చేశారు. వీటి పరిధిలో ఆరు సబ్ డివిజన్లు ఉన్నాయి. జిల్లా పరిధిలో పర్యవేక్షణకు డీఐవో (డిస్ట్రిక్ ఇరిగేషన్ అధికారి)ని నియమించారు. ఈ ఏర్పాట్లన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి. క్షేత్రస్థాయిలో మాత్రం అమలు కాలేదు. కారణం జిల్లాలో కాళేశ్వరం నాలుగు ప్యాకేజీల పరిధిలో పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వీటి ద్వారా వచ్చే కాల్వలు మధ్యతరహా, చిన్న నీటి వనరులను అనుసంధానం చేయలేదు. ఫలితంగా జిల్లా పరిధిలోని ఆరుగురు ఈఈలు వారి పూర్వ విభాగాలకే పరిమితమయ్యారు. జలాశయాల పరిధిలో కాల్వల నిర్వహణ సాఫీగా సాగేందుకు ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్‌కు ఏటా నిధులు కేటాయిస్తారు. డివిజన్ల మధ్య సమన్వయలోపంతో రెండేళ్లుగా పనులు ముందుకు సాగడం లేదు. ఆయకట్టుకు నీటి విడుదల, చెరువులు, కాల్వల నిర్వహణ గాడి తప్పింది. ఎల్లారెడ్డిపేట మండలం దుమాల పెద్దచెరువు రూ.27.46 లక్షలు, అల్మాస్‌పూర్‌లోని ఈదుల చెరువుకు రూ.23.20 లక్షలు, గొల్లపల్లిలోని సంగెం చెరువుకు రూ.23.45లక్షలు, ముస్తాబాద్ మండలం కొండాపూర్, తెర్లుమద్ది, గంభీరావుపేటలోని ఎగువమానేరు ఫీడర్ ఛానళ్ల మరమ్మతులకు రూ.2.33 లక్షలు కేటాయించారు. ఈ పనుల్లో ప్రగతి అంతంత మాత్రమే. ఇప్పటికే యాసంగికి ఎగువమానేరు ద్వారా చెరువులకు నీటిని విడుదల చేశారు. పనులు అసంపూర్తిగా ఉండటంతో వీటి పరిధిలోని చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితి ఉంది. సిరిసిల్ల, వేములవాడ రెండు డివిజన్ల పరిధిలో చెరువులు, కాల్వల మరమ్మతులు, కొన్నింటికి కొత్త ఫీడర్ ఛానళ్ల నిర్మాణాలకు రూ.3 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించారు. ఏడాది గడుస్తున్నా నిధులు మంజూరుకు నోచుకోలేదు. కారణం కాళేశ్వరం ప్యాకేజీ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. డివిజన్ల వారీగా పెండింగ్ పనుల పూర్తికే ప్రాధాన్యతనిస్తున్నారు. దీంతో ఉన్నతాధికారుల నుంచి నిధుల కేటాయింపులో జాప్యం జరుగుతోంది.

మానేరు, మూలవాగుపై 23 చెక్‌డ్యాంల నిర్మాణానికి రెండేళ్ల క్రితం రూ.154 కోట్లు మంజూరయ్యాయి. వాటిలో ఇప్పటికే 14 చెక్‌డ్యాంల నిర్మాణం పూర్తయింది. మిగతా వాటిలో కొన్ని చోట్ల అసంపూర్తిగా, కొన్ని చోట్ల అసలు పనులు ప్రారంభించలేదు. రెండేళ్లుగా గడువు పొడిగిస్తూ వస్తున్నారు. ఎగువమానేరు జలాశయం ఆధునికీకరణకు నాలుగేళ్లుగా ప్రతిపాదనలు పంపుతున్నా అరకొర నిధులతో మరమ్మతులతో సరిపెడుతున్నారు. కాళేశ్వరం 9వ ప్యాకేజీతో అనుసంధానం పనులు పూర్తయితే నిర్వహణ అంతా ఒకే డివిజన్ పరిధిలోకి వస్తుంది. అద్దె గదులు.. సిబ్బంది కొరతసిరిసిల్ల డివిజన్ కార్యాలయాన్ని జలవనరులశాఖగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేశారు. గంభీరావుపేట సబ్ డివిజన్‌ను నర్మాల అతిథి గృహంలో నిర్వహిస్తున్నా రు. మిగతా ఎక్కడా కార్యాలయాలు లేవు. అంతటా అద్దెగదుల్లోనే కొనసాగిస్తున్నారు. మధ్యతరహా జలాశయాల పరిధిలో ప్రాజెక్టుల పరిధిలో గేట్లు ఎత్తేది మొదలు చివరి ఆయకట్టుకు నీరు చేరే వరకు వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆపరేటర్లు, ఫిట్టర్లు, లష్కర్లు, ఎలక్ట్రీషియన్లు అవసరం ఉంటుంది. కానీ జిల్లాలో డీఈలు, ఏఈలు మినహా దిగువ స్థాయి సిబ్బంది పొరుగు సేవల విభాగంలో పని చేస్తున్నవారే ఉన్నారు. రాజరాజేశ్వర జలాశయాన్ని టెండర్ల ద్వారా గుత్తేదారు సంస్థకు అప్పగించారు. ఉద్యోగాల భర్తీలోనూ ఇంజినీర్లు, కార్యాలయాల సిబ్బందికే పరిమితమయ్యారు.

# కో-ఆపరేటివ్ సొసైటీ భూమి కబ్జాకు యత్నం

పరకాల : పరకాలలోని కో–ఆపరేటివ్ సొసైటీకి చెందిన భూమి కబ్జాకు యత్నాలు జరుగుతున్నాయి. గతంలోనే కొందరు ఆక్రమించి ప్రహరీ కట్టగా తాజాగా చేతులు మారిపోయి మొరం పోస్తున్నారు. సర్వే నెంబరు 962లోని 2.20 ఎకరాల భూమి కో–ఆపరేటివ్ సొసైటీది. సొసైటీ అధికారులు సుమారు 40 ఏళ్ల కిందట పరకాలకు చెందిన ఒకరి వద్ద కొనుగోలు చేశారు. అందులో ఉన్న గోదాముల్లో ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించిన బియ్యం, చక్కెర తదితర నిత్యావసర సరకులను నిల్వ చేస్తుంటారు. ఈ క్రమంలో బీసీ కాలనీ సమీపంలో సీఎంఎస్‌కు నూతనంగా గోదాములను నిర్మించడంతో ఇక్కడి వాటిని ఖాళీ చేశారు. అదే సమయంలో పలువురు తమ భూమి అంటూ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి సుమారు నాలుగేళ్ల కిందట కొంతమేర ప్రహరీ కట్టారు. ఆక్రమణకు తెర లేపి ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నించారు. అనంతరం సొసైటీ స్థలం నుంచే పురపాలక సంఘం నుంచి డబుల్ సీసీ రోడ్డు కూడా వేశారు. స్థానికంగా భూముల ధరలు మండిపోతుండగా ఇక్కడి భూమిపై కన్నేసిన కొందరు ఆక్రమణకు యత్నించారు. గత పత్రాల ఆధారంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఇటీవల ఆ భూమిలో మొరం పోశారు. అధికార పార్టీకి చెందిన ఒకరిద్దరి నేతల సహకారంతోనే కబ్జా యత్నాలు సాగినట్లు ప్రచారంలో ఉంది. విలువైన భూమి ఆక్రమణల పర్వం కాబోతున్నట్లు కో–ఆపరేటివ్ సొసైటీ అధికారుల దృష్టికి వెళ్లడంతో కాపాడేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.

# ఖాళీల భర్తీ నిలిచి.. బోధన కుంటుపడి!

పరకాల : ఉత్తర తెలంగాణలో ఉస్మానియా తర్వాత రెండో అతిపెద్ద విశ్వవిద్యాలయం కాకతీయ. 47 పీజీ, 77 డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ ఫార్మసీ, విద్య, న్యాయశాస్త్ర కోర్సులతో పాటు దూరవిద్య కేంద్రంలో 28 కోర్సులు అందిస్తోంది. ఇంతటి ఘన చరిత్ర కలిగిన కాకతీయ విశ్వవిద్యాలయంపై వివక్ష కొనసాగుతోంది. గత 13 ఏళ్ల నుంచి అధ్యాపకుల భర్తీ నిలిచిపోయింది. ఏటా ఉద్యోగ విరమణలు జరుగుతున్నా.. నియామకాలు లేకపోవడం వల్ల ఖాళీలు పెరిగిపోతున్నాయి. విద్యా ప్రమాణాలకు గండి పడుతోంది. ఉన్నత విద్య నవ్వుల పాలవుతోంది.

300 మంది ఉద్యోగ విరమణ

కేయూలో 391 రెగ్యులర్ అధ్యాపక ఉద్యోగాలు ఉన్నాయి. ఇప్పటి వరకు 300 మంది ఉద్యోగ విరమణ పొందారు. వీరి స్థానాల్లో నియామకాలు చేపట్టకపోవడంతో ఖాళీల సంఖ్య ఏటేటా పెరిగిపోతోంది. 12 విభాగాల్లో రెగ్యులర్ అధ్యాపకులే లేరు. ప్రత్యామ్నాయ బోధన కోసం ఒప్పంద, తాత్కాలిక అధ్యాపకుల సేవలు అనివార్యమవుతున్నాయి. కేవలం 91 మంది మాత్రమే బోధనతో పాటు పరిపాలన విధులను నిర్వర్తిస్తున్నారు. పరిపాలన పనుల కోసం అధిక సమయం కేటాయించడంతో బోధన కుంటుపడుతోంది. విద్యాప్రమాణాలు మంటగలుస్తున్నాయనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.

2017లో అనుమతి వచ్చినా..

300 ఖాళీల భర్తీకి విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు పలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో 2017లో రాష్ట్ర ప్రభుత్వం 136 ఉద్యోగాల భర్తీకి అనుమతించింది. ఇందులో 125 అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 11 అసొసియేట్ ప్రొఫెసర్ల పోస్టులు ఉన్నాయి. వివిధ సాంకేతిక కారణాలతో భర్తీ ప్రక్రియ ఆగిపోయింది. ప్రస్తుతం 172 మంది ఒప్పంద, 206 మంది తాత్కాలిక విధానంలో అధ్యాపకులు బోధిస్తున్నారు. వీరిలో కొందరికి పరిపాలన పదవులు కూడా అప్పగించారు. రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న వీరికి వేతనాల్లో మాత్రం భారీ వ్యత్యాసం ఉంది.

ఇప్పట్లో అయ్యేనా?

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేయడంపై దృష్టి సారించింది. ఇప్పటికే వరుస ప్రకటనలు చేసింది. చాలా మంది సన్నద్ధమవుతున్నారు. కానీ విశ్వవిద్యాలయాల్లో ఖాళీలను పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. కేయూ 136 ఉద్యోగాల భర్తీకి అనుమతించిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. నియామక మండలిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించిన సర్కారు.. ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదు. ప్రత్యేక చట్టం తీసుకురావడంలో తీవ్ర జాప్యం నెలకొంది. ఫలితంగా భర్తీ ప్రక్రియ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందని విశ్వవిద్యాలయ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. ఇవీ నష్టాలు నాణ్యమైన బోధనకు గండిపడుతోంది వివిధ కోర్సుల్లో పీహెచ్‌డీ సీట్లు తగ్గుతున్నాయి పర్యవేక్షకుల కొరత ఏర్పడుతోంది పరిపాలన అధికారులు లేక.. వివిధ ప్రకటనల్లో జాప్యం జరుగుతోంది ఒక్కొక్క అధ్యాపకుడు మూడు, నాలుగు పరిపాలన పదవులు నిర్వహించాల్సి వస్తుంది. ఫలితంగా దేనికి సరైన న్యాయం జరగడం లేదు.

# భద్రాద్రి.. మరోసారి మెరిసింది

పాల్వంచ : పారిశుద్ధ్య చర్యల ప్రగతితో మన్యం జిల్లా భద్రాద్రి మరోసారి తన మార్కు చాటుకుంది. స్వచ్ఛభారత్, స్వచ్ఛ సర్వేక్షణ్(గ్రామీణ్) నెలవారీ ర్యాంకుల్లో '2 స్టార్ రేటింగ్'లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. స్వచ్ఛత దిశగా గ్రామీణ ప్రాంతాలను ప్రోత్సహించేందుకు కేంద్రం 'స్వచ్ఛ భారత్' ర్యాంకులు ప్రకటిస్తోంది. సర్వే (బేస్‌లైన్) ఆధారంగా నెలకు, ఆరు నెలలకోసారి జిల్లాల స్థానాలే మిటో ప్రకటిస్తోంది. తాజాగా తాగునీరు, పారిశుద్ధ్య ప్రగతి డిసెంబరు నివేదికను విడుదల చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషం. దిగువ స్థానంలోనూ ఖమ్మం జిల్లా నిలవకపోవడం గమనార్హం.

గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పల్లెప్రగతి కార్యక్రమం మార్పులు తీసుకొచ్చింది. చెత్త సేకరణకు ప్రతి పంచాయతీకి ట్రాక్టర్లను పంపిణీ చేసింది. తడి, పొడి చెత్త బుట్టలను అందజేసి ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చింది. గ్రామాల్లో సేకరించిన చెత్తను డంపింగ్‌యార్డులకు సిబ్బంది తరలిస్తున్నారు. తడి వ్యర్థాలతో తయారుచేసిన సేంద్రియ ఎరువులు, ఘన వ్యర్థాలను విక్రయించటం ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరుతోంది. వ్యక్తిగత మరుగుదొడ్లు, ఇంకుడుగుంతల నిర్మాణం సత్ఫలితాలిస్తోంది.



డిసెంబర్‌లో కేటాయించిన అంశాలు

నివాసాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించడం, వినియోగించడం.

తడిపొడి వ్యర్థాలను వేర్వేరుగా సేకరించడం.

స్థానిక సంస్థల కార్యాలయాల్లో మరుగుదొడ్ల నిర్మాణం.

య స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ వాల్ పెయింటింగ్.

మురుగునీటి నిర్వహణకు తక్షణ చర్యలు.

కంపోస్ట్‌షెడ్ల నిర్మాణం.

య పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దడం.

లోపాలు సరిదిద్దుకుంటే..

కొన్ని పల్లెల్లో రూ.లక్షలతో నిర్మించిన సెగ్రిగేషన్ షెడ్లు అధ్వానంగా మారాయి. ఇంకుడుగుంతలకు పలు మండలాల్లో బిల్లులు చెల్లించలేదు. తద్వారా పనులు నిలిచిపోతున్నాయి. ఇప్పటివరకు ఫోర్ స్టార్ ప్రగతి సర్వేను కేంద్రం విడుదల చేసింది. ఏప్రిల్ చివరి నాటికి అన్ని పంచాయతీలు స్వచ్ఛత ప్రగతిని సంపూర్ణంగా ఆన్‌లైన్‌లో నిక్షిప్తపరచటంతో పాటు అంతర్గత తనిఖీలు పూర్తి చేస్తే ఫైవ్‌స్టార్ రేటింగ్ కేటాయించనుంది. ఇప్పటివరకు భద్రాద్రికి రెండుసార్లు (అక్టోబర్, డిసెంబర్ నెలల్లో) 2 స్టార్ రేటింగ్ వచ్చింది. లోపాలను సరిదిద్దుకుంటే ఏప్రిల్‌లో జరిగే చివరి పోటీల్లో భద్రాద్రి, ఖమ్మం జిల్లాలు జాతీయ పురస్కారంతో మెరువొచ్చు.

## పీహెచ్‌సీకి మార్గం సుగమం..
## నిధుల మంజూరే ఆలస్యం

కరీంనగర్ : అటవీ ప్రాంతమైన వీర్నపల్లి మండలంలో ఏడేళ్ల క్రితం మంజూరైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) నిర్మాణానికి మార్గం సుగమమైంది. అటవీశాఖకు చెందిన భూమి కేటాయింపుతో ఎట్టకేలకు ఊరట లభించింది. నిధులు మంజూరైతే భవనం పనులు చేపట్టేందుకు అవకాశం ఉంటుంది. పీహెచ్‌సీ పూర్తయితే వీర్నపల్లిలోనే మండల వాసులకు మెరుగైన వైద్యం అందనుంది.

వీర్నపల్లి మండలంలో 17 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 20 వేలకు పైగా జనాభా ఉన్నారు. మండలంలో గిరిజనులే ఎక్కువగా ఉన్నారు. రెండు ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా కేవలం ముగ్గురు ఏఎన్‌ఎంలే పని చేస్తున్నారు. అటవీ ప్రాంతం కావడంతో ఇక్కడి ప్రాంతవాసులు వాతావరణ మార్పులతో వచ్చే వ్యాధులు మొదలుకొని గర్భిణులు పరీక్షలకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఆరోగ్య కేంద్రం దగ్గర్లో లేకపోవడంతో అంబులెన్సులోనే ప్రసవాలు జరిగిన ఘటనలు ఉన్నాయి. అత్యవసరమైతే శివారు గ్రామమైన శాంతినగర్, వన్‌పల్లి నుంచి ఎల్లారెడ్డిపేట పీహెచ్‌సీకి 26 కిలోమీటర్లు, సిరిసిల్ల జిల్లా ఆసుపత్రికి 44 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుంది. వీర్నపల్లిని సాగి (సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన)లో భాగంగా దత్తత తీసుకున్న మాజీ ఎంపీ, ప్రస్తుత రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ ఇక్కడి ప్రాంత ప్రజల కష్టాలను చూసి వీర్నపల్లికి 2016వ సంవత్సరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయించారు. అప్పుడే ఉత్తర్వులు వచ్చినా స్థల కేటాయింపులో జాప్యం కారణంగా ఏడేళ్లుగా నిర్మాణానికి నోచుకోలేదు. ఇటీవల ప్రజాప్రతినిధులు సమస్యను మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. మంత్రి సానుకూలంగా స్పందించి అనుకూల మార్గాలు పరిశీలించాల్సిందిగా కలెక్టర్‌కు సూచించారు. ఇటీవల కలెక్టర్ అనురాగ్ జయంతి అటవీశాఖ



కు చెందిన రెండెకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. భూమికి సంబంధించిన పత్రాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తహసీల్దారు అప్పగించారు. దీంతో అడ్డంకులు తొలగిపోయాయి. నిధులు మంజూరు కాగానే భవన నిర్మాణం ప్రారంభం కానుంది.

వైద్య సేవలు ఇలా...

ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటయితే 12 గంటల పాటు వైద్య సేవలు అందుతాయి. అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారు. గర్భిణులకు సాధారణ ప్రసవాలు నిర్వహించే అవకాశం ఉంటుంది. సీజనల్ వ్యాధుల సమయంలో వెంటనే వైద్యులు, సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనలు చేయవచ్చు. వ్యాధులను త్వరగా గుర్తించేందుకు అవకాశం ఉంటుంది. గర్భిణులకు ఇక్కడే పరీక్షలు నిర్వహించవచ్చు. వైద్యాధికారి, ఏఎన్‌ఎంలు, ఆరోగ్య పర్యవేక్షకులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వంటి సిబ్బంది అందుబాటులో ఉంటారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంటాయి.

మంత్రికి రుణ పడి ఉంటాం

ఏడేళ్ల క్రితం మంజూరైన పీహెచ్‌సీ నిర్మాణానికి స్థలం దొరకకపోవడంతో నిర్మాణంలో జాప్యం జరిగింది. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. భారాస జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యతో కలిసి మంత్రి కేటీఆర్‌కు సమస్యను వివరించాం. వెంటనే స్పందించిన మంత్రి సమస్య పరిష్కరించాలంటూ కలెక్టర్‌కు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రెండెకరాల అటవీభూమి కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మంత్రి కేటీఆర్‌కు రుణపడి ఉంటాం.
గుగులోతు కళావతి, జడ్పీటీసీ సభ్యురాలు, వీర్నపల్లి

నిధులు రాగానే పనులు ప్రారంభం

2016వ సంవత్సరంలో వీర్నపల్లికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరైంది. స్థలాన్ని అప్పగించడంలో జాప్యం కారణంగా నిర్మాణం జరగలేదు. వారం రోజుల ముందు రెండెకరాల విస్తీర్ణానికి చెందిన భూమిని కేటాయిస్తూ పత్రాలు అప్పగించారు. హద్దులు ఏర్పాటు చేయాల్సి ఉంది. నిధుల కోసం కలెక్టర్ అనురాగ్ జయంతి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. నిధులు రాగానే పనులు ప్రారంభిస్తాం. సుమన్‌మోహన్‌రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

## రహదారులు గుంతలమయం

కరీంనగర్ : రెండు రోజులుగా కురుస్తున్న వర్షం నుంచి తగ్గుముఖం పట్టింది. తారు రోడ్లపై గుంతలు పడటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అంతర్గత రహదారులు భయంకరంగా తయారయ్యాయి. శర్మనగర్, మంకమ్మతోట, హౌసింగ్‌బోర్డుకాలనీలోని పలు వీధుల్లో ఇళ్ల ఎదుట నిలిచిన వరద ఉండటంతో ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు పడ్డారు. భగత్‌నగర్‌లో రేకుల షెడ్డు పడిపోయింది. టవర్ సర్కిల్‌లో పలు దుకాణాల్లో నీరు చేరింది. స్మార్ట్‌సిటీ డ్రైనేజీలు నిర్మించగా సైడ్ డ్రైయిన్ల నుంచి వచ్చిన వరద



వెనక్కి వస్తోంది. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మానకొండూర్- శ్రీనివాస్‌నగర్ దారి పూర్తిగా ధ్వంసమైంది. మానకొండూర్ సహకార సంఘం ఎదుట రోడ్డుపై గుంతలు పడ్డాయి. శ్రీనివాస్‌నగర్ సమీపంలోని ఒడ్డెర కాలనీ వద్ద రోడ్డుపై గుంతలు పడడంతో వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు.

కూలిన పాఠశాల ప్రహరీస్థానిక టవర్‌సర్కిల్ ప్రాంతంలోని ప్రభుత్వ గంజ్ ఉన్నత పాఠశాల ప్రహరీ వర్షాలకు కూలింది. పక్కనే ఉన్న స్తంభానికి ఆనుకొని నిల్చింది. స్థానిక కార్పొరేటర్ కమల్‌జీత్ కౌర్, డివిజన్ భారాస నాయకుడు సోహన్‌సింగ్ నగర పాలక సంస్థ అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించలేదు. విద్యుత్తు శాఖ సిబ్బంది సహకారంతో ప్రహరీని తొలగించారు.

# వైకుంఠధామం.. నిర్మాణాలు జాప్యం



మహబూబాబాద్ : ఉమ్మడి వరంగల్‌లోని పురపాలికల్లో మోడల్ వైకుంఠధామాల నిర్మాణాలు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం వీటి నిర్మాణానికి రూ.కోటి చొప్పున నిధులను కేటాయించింది. ఆరు నెలల్లో పూర్తి కావాల్సి ఉండగా ఇప్పటికీ కొన్ని పనులు పూర్తి కాలేదు. తొమ్మిది పురపాలక సంఘాల్లో 12 వైకుంఠధామాల్లో నాలుగు పూర్తయ్యాయి. తొర్రూరు, మరిపెడ, మహబూబాబాద్‌లో ప్రారంభమయ్యాయి. పరకాలలో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిలోనూ పలు నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి.

ఈ సౌకర్యాలు ఉండాలి.. రెండెకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఆదర్శ వైకుంఠధామాల్లో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు వసతులు కల్పించాలి. ప్రవేశ మార్గం వద్ద స్వాగత ద్వారం, బోరు వేసి కరెంటు మోటారు ఏర్పాటు, లోపల ఒక భవనంలో కార్యాలయ గది, అస్థికలు భద్రపర్చే గది, కర్మకాండ చేసే పూజామండపం, స్నానాల గదులు, మరుగుదొడ్లు, కర్రలు నిల్వ చేసే గది, రెండు దహన వాటికలు, వాటికి అభిముఖంగా సుమారు వంద మంది బంధువులు(ప్రజలు) అంతిమ సంస్కారాల ప్రక్రియను చూసేందుకు గ్యాలరీ, చుట్టూ ప్రహరీ ఉండాలి.

ఏడాదిన్నర కావొస్తున్నా..భూపాలపల్లి పట్టణంలోని జంగేడు శివారులో ఏడాదిన్నర కిందట పనులు ప్రారంభించారు. 60శాతం పూర్తి చేసిన గుత్తేదారు బిల్లులు రావడం లేదని అసంపూర్తిగా వదిలేశారు. భవనాలకు ప్లాస్టింగ్ చేపట్టాలి. ప్రహరీ నిర్మించాలి. పచ్చదనం కోసం మొక్కలు నాటాల్సి ఉంది.

పట్టన్నట్లుగా పనులు

మహబూబాబాద్ పట్టణం రామచంద్రాపురం కాలనీలో వైకుంఠధామం పనులు 80 శాతమే పూర్తయ్యాయి. గ్యాలరీలో నిర్మించిన మెట్లు ఎక్కడానికి పెద్దవారు ఇబ్బంది పడే అవకాశం ఉంది.

60 శాతమే పనులు

జనగామ పట్టణంలో హనుమకొండకు వెళ్లే దారికి సమీపంలోని కుంట స్థలంలో నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు 60 శాతం పనులు పూర్తయ్యాయి. మున్సిపాలిటీ నిధుల్లోంచి మట్టిని పోసి చదును చేశారు.

నర్సంపేటలో ఇలా..

నర్సంపేట పట్టణంలోని విలీన గ్రామమైన ద్వారకపేటలో పసునూరి కాలువ పక్కనున్న రెండెకరాల విస్తీర్ణంలోని శ్మశానవాటికలోనే మోడల్ వైకుంఠధామం నిర్మిస్తున్నారు. ఇప్పటి వరకు 60 శాతం పనులు పూర్తయ్యాయి. ప్లాస్టింగ్‌తో పాటు తుది మెరుగులు దిద్దాల్సి ఉంది. వైకుంఠధామంలో ప్రవేశద్వారం నుంచి దహన వాటికల వరకు సీసీ రహదారి నిర్మించాలి. లోపల మైదానం మొరంతో ఎత్తు పెంచాలి. పచ్చదనం పెంపొందించే పనులకు ప్రణాళికలు రూపొందించాల్సి ఉంది. వచ్చే రెండు నెలల్లో పనులు పూర్తి చేస్తామని పుర ఛైర్‌పర్సన్ గుంటి రజని తెలిపారు. అసంపూర్తిగా.. డోర్నకల్ పురపాలక సంఘంలో రూ.కోటి నిధులతో చేపట్టిన ఆదర్శ వైకుంఠధామం పనులు మొత్తం పూర్తికాలేదు. 70 శాతం వరకే పనులు చేపట్టి వదిలేశారు.

వర్ధన్నపేట పురపాలక సంఘంలో రెండు వైకుంఠధామాల పనులు ప్రారంభించారు. పట్టణంలో 80, డీసీ తండాలో 70 శాతం వరకే పూర్తయ్యాయి. ఈ నెల చివరిలోగా పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# గుడుంబా మత్తు.. జీవితాలు చిత్తు



మహబూబాబాద్ : గుడుంబా తయారీని పూర్తిస్థాయిలో నియంత్రణ చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. జిల్లాలోని మహదేవ్‌పూర్ సబ్ డివిజన్‌లోని ఐదు మండలాల్లో మహమ్మారి ప్రభావం తగ్గడం లేదు. పట్టుబడిన వారిపై ఓ వైపు కేసులు నమోదు చేస్తున్నా.. తయారీదారుల్లో మార్పు రావడం లేదు. గతేడాది కాటారం, మహాముత్తారం మండలాల్లోని కొందరిపై పీడీయాక్టు నమోదు చేసి జైలుకు పంపించారు. ఆయా గ్రామాల్లో కొన్ని రోజులు పరిస్థితి అదుపులో ఉన్నా.. ప్రస్తుతం మళ్లీ అదే పనికి పూనుకుంటున్నారు. గ్రామాల్లోని ప్రధాన రహదారుల పక్కనే గుడుంబా విక్రయాలు జరుగుతుండటంతో.. పురుషులు మత్తుకు బానిసలవుతున్నారు. దీంతో కుటుంబ పోషణ భారం మహిళలపై పడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లోని యువత సైతం మహమ్మారి వలలో చిక్కుకోవడం ఆందోళన కల్గిస్తోంది.

తయారీ కేంద్రాలు

మహాముత్తారం మండలంలో పెగడపల్లి, ప్రేమ్‌నగర్, కొర్లకుంట, కాటారం మండలంలోని గట్లకుంట, కొత్తపల్లి తండా, పలిమెల మండలంలోని సర్వాయిపేట, మల్హర్ మండలంలోని కొయ్యూర్, అడవాలపల్లి దుబ్బపేట, తాడిచర్ల అన్‌సాన్‌పల్లి, పలిమెల మండలంలోని సర్వాయ్‌పేట గ్రామాలు ప్రధాన సారా తయారీ కేంద్రాలుగా ఉన్నాయి. ఇక్కడి నుంచి దాదాపు సబ్ డివిజన్‌లోని అన్ని గ్రామాలకు సరఫరా అవుతోంది.

చర్యలు శూన్యం

కాటారం ఆబ్కారీ శాఖ పరిధిలో ఐదు మండలాలున్నాయి. గతేడాది ఈ మండలాల పరిధిలోని గుడుంబా తయారీదారులు ఆరుగురిపై పీడీ యాక్టు ప్రయోగించారు. మహాముత్తారం మండలం కొర్లకుంట పంచాయతీకి చెందిన తయారీదారులు బైండోవర్ ఉల్లంఘనకు పాల్పడిన ఎనిమిది మందికి జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధించారు. అధికారులు తాత్కాలికంగా చర్యలు చేపట్టడంతో పరిస్థితి ఎప్పటిలాగే మారింది. ఈ ఏడాది కాటారం పరిధిలో ఇప్పటివరకు 120 మందిపై కేసులు నమోదు చేశారు. 673 లీటర్ల గుడుంబా పట్టుబడింది. 25,610 లీటర్ల బెల్లం పానకం నిల్వలను ధ్వంసం చేశారు. రవాణా చేస్తున్న ఆరు వాహనాలను స్వాధీనం చేసుకొని 73 మందిని బైండోవర్ చేశారు.

ఉదంతాలివీ.. మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన గడిపల్లి దుర్గమ్మ(40) భర్త సడవళి పదేళ్లుగా గుడుంబాకు బానిసయ్యాడు. భర్త కుటుంబాన్ని పట్టించుకోవడంలేదని గతేడాది మార్చిలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ఆమె చనిపోయిన కొద్ది నెలలకే గుడుంబా మత్తులో మెట్లపై నుండి పడి భర్త మృతి చెందాడు. దీంతో కూతురు(20), కొడుకు(13) అనాథలయ్యారు.

గత ఫిబ్రవరిలో మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన బోద ధర్మయ్య(40) అదే గ్రామంలో గుడుంబా విక్రయించే మహిళ వద్ద గుడుంబా తాగడానికి ఖాతా పెట్టారు. డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడంతో ఆమె అల్లుడు రాములు డబ్బులు ఇవ్వాలని మందలించారు. దీంతో అతనిపై కక్ష పెంచుకున్న ధర్మయ్య మత్తులో గొడ్డలితో దాడి చేసేందుకు వెళ్లి రాములు, అతని భార్య చేతిలో హతమయ్యాడు.

కొర్లకుంట గ్రామానికి చెందిన 28 ఏళ్ల యువకుడు పదేళ్లుగా గుడుంబాకు బానిసై, ఏ పని చేయని స్థితిలో ఉన్నాడు. ప్రస్తుతం ఇతని మానసిక పరిస్థితి సరిగా లేక పిచ్చివాడిలా ప్రవర్తిస్తున్నాడు.

పీడీ యాక్టు ప్రయోగిస్తాం..-ప్రశాంతి, ఆబ్కారీ సీఐ, కాటారం

గుడుంబా నియంత్రణకు సారా తయారీదారులను బైండోవర్ చేస్తున్నాం. అయినా బైండోవర్ ఉల్లంఘనలకు పాల్పడితే జరిమానా విధిస్తున్నాం. ఇటీవల మహాముత్తారం మండలంలోని ప్రేమ్‌నగర్, పెగడపల్లి గ్రామాల్లోని ఇద్దరు సారీ తయారీదారులపై భారీ జరిమానా విధించాం. కాటారం ఆబ్కారీ ఠాణాలో తొమ్మిది మంది కానిస్టేబుళ్లకు ఐదుగురు ఉండగా మిగిలిన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పూర్తి స్థాయిలో నియంత్రణ సాధ్యం కావడం లేదు. పోలీసు శాఖ సహాయం తీసుకుంటాం. గతేడాది ఆరుగురిపై పీడీయాక్టు ప్రయోగించాం.. మరోసారి కఠిన చర్యలకు సిద్ధమవుతాం..

# కలల గృహంలో కాలు మోపేదెన్నడో..?

నల్గొండ: పేదవారికి సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాలో నిర్మించిన రెండు పడకగదుల ఇళ్లను ఎప్పుడు పంపిణీ చేస్తారోనని అర్హులు ఎదురు చూస్తున్నారు. రెండు నెలల క్రితం ఉమ్మడి జిల్లాలోని పురపాలిక పరిధిలో నిర్మించిన ఇళ్లకు అర్హులైన వారి నుంచి అధికారులు దరఖాస్తులను ఆహ్వానించారు. నల్గొండ జిల్లాలోని నల్గొండ, మిర్యాలగూడ, దేవరకొండ పురపాలికల్లో 1656 ఇళ్లకు దరఖాస్తులను ఆహ్వానించారు. మూడింటికి కలిపి 28,183 దరఖాస్తులు రాగా..నల్గొండలో 552 ఇళ్లకు అత్యధికంగా 13,230 మంది దరఖాస్తు చేసుకున్నారు. జిల్లా ఉన్నతాధికారి మార్గదర్శకత్వంలో ఆర్డీవోలకు అర్హులను ఎంపిక చేసే బాధ్యతను అప్పగించారు. పలు ఆరోపణలు రావడంతో లబ్ధిదారుల ఎంపిక జరిగినా ఇళ్లను మాత్రం అధికారులు పంపిణీ చేయలేదు. దీంతో లక్కీడ్రాలో అర్హత సాధించిన వారు పంపిణీ ఎప్పుడు ఉంటుందోనని నిరీక్షిస్తున్నారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల్లో మొత్తం 17,199 ఇళ్లు మంజూరుకాగా..ఇప్పటి వరకు 6,391 ఇళ్ల నిర్మాణం పూర్తయింది. ఇందులో కేవలం 880 ఇళ్లను మాత్రమే లబ్ధిదారులకు అందజేశారు.

ఆగస్టులో పంపిణీ..!

లబ్ధిదారుల ఎంపిక పూర్తైన చోట వచ్చే నెలలో ఇళ్లను పంపిణీ చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. దీంతో వచ్చే నెల రెండో వారం నుంచి పంపిణీ ప్రక్రియను ప్రారంభించి నెల రోజుల్లో ప్రక్రియను పూర్తి చేస్తామని ఓ జిల్లా ఉన్నతాధికారి వెల్లడించారు. ఉమ్మడి జిల్లాలో పన్నెండు నియోజకవర్గాలకు సాగర్‌లో మినహా అన్నింటిలో ఈ పథకాన్ని ప్రారంభించగా..నాగార్జునసాగర్ నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటి వరకు 1400 ఇళ్లు మంజూరు కాగా..1080 ఇళ్లకు టెండర్లు పిలిచారు. గుత్తేదారులెవరూ ముందుకు రాకపోవడంతో ఇప్పటి వరకు ఒక్క ఇంటి నిర్మాణం కూడా ప్రారంభం కాలేదు. యాదాద్రి జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారుడికి కూడా ఇళ్లను అప్పగించకపోవడం గమనార్హం. నల్గొండ, యాదాద్రి జిల్లాలతో పోలిస్తే సూర్యాపేట జిల్లాలో ఈ పథకం పురోగతి కొంత మెరుగ్గా ఉంది.దేవరకొండ పట్టణంలో ప్రభుత్వం 540 రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టి.. లక్కీ డ్రా ద్వారా అర్హులను గుర్తించే ప్రక్రియను ప్రారంభించింది. తాము అర్హులైనా తమకు ఇల్లు రాలేదని ఆందోళన చేస్తూ పట్టణంలోని పేదలు ఈ ఏడాది మార్చి 13న రెండు పడకగదుల ఇళ్ల సముదాయాన్ని ముట్టడించారు. పలువురు ఇళ్లలోకి చొరబడి ఆక్రమించే ప్రయత్నం చేయగా.. అక్కడి నుంచి వెళ్లిపోయారు.

## వేదిక బాగుంది..
## నిర్వహణ భారమైంది

మునుగోడు : రైతులతో ఏ సమావేశాలను ఏర్పాటు చేయాలన్నా.. గతంలో వ్యవసాయ అధికారులకు ఇబ్బందులు ఉండేది. ఆ ఇబ్బందులు ఉండకూడదని ఆలోచన చేసిన ప్రభుత్వం రైతు వేదికల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ప్రతి ఐదు వేల ఎకరాలకు ఒక క్లస్టర్ చొప్పున రైతు వేదికలను నిర్మించి అందుబాటులోకి తెచ్చింది. అన్నదాతలతో రైతు సమన్వయ సమితి సమావేశం, వానాకాలం, యాసంగి సీజన్ పంటలపై శాస్త్రవేత్తలతో రైతులకు అవసరమైన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. రైతులకు ఎలాంటి సందేహం నెలకొన్నా.. నేరుగా వారి దృష్టికి తీసుకెళ్లేందుకోసం ఒక్కో క్లస్టర్లో ఉన్న రైతు వేదికకి ఒక ఏఈవోను నియమించారు. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికీ.. రైతు వేదిక నిర్వహణ భారం తలనొప్పిగా మారింది. నెలలు గడుస్తున్నా.. ప్రభుత్వం నుంచి నిర్వహణ ఖర్చులకు నిధులు విడుదల చేయకపోవడంతో వ్యవసాయ విస్తరణ అధికారులకు అదనపు భారం పడుతోంది.

నల్గొండ జిల్లా వ్యాప్తంగా 140 రైతు వేదికలు ఉన్నాయి. వీటి నిర్వహణ కోసం ప్రతి క్లస్టర్ రైతు వేదికకు ప్రతి నెల రూ. 9 వేల చొప్పున



ఇస్తామని ప్రభుత్వం ప్రకటన చేసింది. అటెండర్‌కు – రూ.3 వేలు, విద్యుత్తు బిల్లు రూ. 1000, స్టేషనరీ రూ.1000, శిక్షణ సమావేశాలకు రూ.2500, నీటి ఖర్చు రూ.500, ఇతర ఖర్చులు రూ.1000 చొప్పున ఖర్చు చేయాల్సి ఉంటుంది. దానిలో భాగంగా గతేడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ఐదు నెలల బిల్లులను డిసెంబరు చివరి వారంలో ప్రతి రైతు వేదికకు రూ.45 వేల చొప్పున ఖాతాలో నగదును జమ చేశారు. కానీ గతేడాది సెప్టెంబరు నుంచి ఈ యేడాది జూన్ వరకు ఎలాంటి నిధులు ప్రభుత్వం నుంచి రాలేదు. దీంతో నిర్వహణ ఇబ్బందిగా మారింది. నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో కొన్నిచోట్ల అటెండర్లు వచ్చేందుకు ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. ఏ నెలకు ఆ నెల చొప్పున నిర్వహణ ఖర్చులు వేస్తే తప్ప ఇబ్బందులు తప్పేలా లేవని పలువురు ఏఈవోలు పేర్కొంటున్నారు.

## పరిధుల గిరి..
## ప్రాణాలు హరీ..!

నల్గొండ:జిల్లాలోని చింతపల్లి మండలం నల్గొండ-రంగారెడ్డి జిల్లాల పరిధిలో ఉంది. హైదరాబాద్-నాగార్జునసాగర్ జాతీయ రహదారి చింతపల్లి మండలం మీదుగా వెళ్తుంది. చింతపల్లి నుంచి హైదరాబాద్ వైపు 5 కి.మీ.దూరం వెళ్తే ఈ రహదారి సగభాగం(ఎడమవైపు) రంగారెడ్డి జిల్లాకు, మరో భాగం(కుడివైపు) నల్గొండ జిల్లా పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తాయి. ఇక్కడ ఏదైనా ప్రమాదం జరిగితే అది ఏ స్టేషన్ పరిధిలోకి వస్తుందో నిర్ధారించుకొనేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. చింతపల్లి నుంచి హైదరాబాద్ వైపు 7 కి.మీ. దూరం వెళ్తే ఎడమ వైపు రంగారెడ్డి జిల్లాలోకి, కుడిపైపు నల్గొండ జిల్లా పరిధిలోని వస్తుంది.పోలీస్ స్టేషన్‌లకు స్పష్టమైన పరిధులు నిర్ణయించినా.. వాటిపై సరైన అవగాహన లేని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవే రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగితే ఏ స్టేషన్ పరిధిలోకి వస్తుందో తెలియని దుస్థితి.

మూడు స్టేషన్లకు..హైవే రహదారిపై మదనపురం, చాకలిశేరిపల్లి, అన్నబోయినల్లి, వింజమూరు గేట్ల సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగితే చింతపల్లి, రంగారెడ్డి జిల్లా మాడ్గులపల్లి పోలీసులకు చెమటలు పడుతాయి. ప్రమాదం జరిగిన 15 కి.మీ. దూరం వెళ్తే చివరకు ఆ పరిధి తమ పరిధిలోకి రాకపోతే వెనుదిరిగే పరిస్థితి ఉండటంతో తలలుపట్టుకుంటున్నారు.మాల్, మర్రిగూడకు వెళ్లే రహదారిపై ప్రమాదం జరిగినా, దొంగతనం జరిగినా చింతపల్లి, రంగారెడ్డి జిల్లా పరిధిలోని యాచారం పోలీసులకు కంటిమీద కునుకులేకుండా పోతుంది.మొబైల్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేయాలి

హైవే రహదారిపై మొబైల్ అంబులెన్స్ ఏర్పాటు చేస్తే ప్రమాదం జరిగిన తక్షణమే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించే అవకాశం ఉంది.



ప్రమాదం జరిగిందనే విషయం తెలియగానే పరిధుల విషయంతో కొంత ఇబ్బంది పడుతున్నామనే అభిప్రాయం పోలీసుల్లో ఉంది. మొబైల్ అంబులెన్స్‌ను ఏర్పాటు చేస్తే సమస్య తీరుతుందని రెండు జిల్లాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

కనిపించని 108..

హైవే పై రోడ్డు ప్రమాదాలు జరిగితే సకాలంలో క్షతగాత్రులకు వైద్యం అందించేందుకు అప్పట్లో చింతపల్లి మండలానికి 108 అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. అనంతరం అంబులెన్స్‌ను ఇక్కడి నుంచి కొండమల్లేపల్లికి తరలించారు. దీంతో రోడ్డు ప్రమాదం జరిగితే సకాలంలో 108 వచ్చే పరిస్థితి లేదు.

మచ్చుకు ఉదాహరణలు కొన్ని....

చింతపల్లి మండలంలోని వింజమూరు గేట్ సమీపంలో ఓ కారు బోల్తా కొట్టడంతో ఐదుగురు యువకులు కారులో చిక్కిపోయారని చింతపల్లి, మాడ్గులపల్లి పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాదం జరిగిన ప్రాంతం మా పరిధిలోకి వస్తుందో రాదో తెలియదని ఘటన స్థలానికి వచ్చేందుకు పోలీసులు వెనుకడుగు వేశారు. చివరకు చింతపల్లికి దగ్గర ఉండటంతో ఘటన స్థలానికి చేరుకొని కారులో ఉన్న ఐదుగురిని బయటకు తీశారు. అప్పటికే ఐదుగురు మృతి చెందారు. చివరకు ఈ ప్రాంతం మాడ్గులపల్లి పరిధిలోకి వెళ్లింది.

# వ్యాధులు ముసురు కాలం

ఖమ్మం : వర్షాకాలం వెన్నంటే వ్యాధుల భయం పొంచి ఉంటోంది. ఇటీవల కురిసిన వర్షాలు, పారిశుద్ధ్య లోపంతో ప్రజలు జ్వరాలబారిన పడుతున్నారు. ఖమ్మం జిల్లా సర్వజనాసుపత్రికి వస్తున్న ఓపీ(బయటి రోగులు) సంఖ్యే దీనికి నిదర్శనం. జ్వరాలు, సీజనల్ వ్యాధులు ప్రబలుతుండటంతో క్రమేణా ఓపీ సంఖ్య పెరుగుతోంది. అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలిలని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

పారిశుద్ధ్యం అంతంతమాత్రం!

జిల్లావ్యాప్తంగా కురిసిన వర్షాలతో పారిశుద్ధ్యం లోపిస్తోంది. ఎక్కడికక్కడ నీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలకు ఆవాసాలుగా మారుతున్నాయి. దోమకాటుతో వచ్చే డెంగీ, మలేరియా, చికన్‌గున్యా, టైఫాయిడ్ సమస్యలతోపాటు జ్వరం, దగ్గు, న్యుమోనియా, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలతో ఆసుపత్రికి వస్తున్నవారి సంఖ్య పెరుగుతోంది. ఖమ్మం సర్వజనాసుపత్రి రోగులతో కిక్కిరిసిపోతోంది. వాతావరణం చల్లబడటంతో వయోవృద్ధులు తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్య(రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్)లను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికి 145 మంది వృద్ధులు చికిత్స తీసుకున్నారు. గ్రామాలతో పాటు పట్టణాల్లో మురుగు కాలువలు, చెత్త కుప్పలపై దోమలు వాలడంతో వ్యాధులు ఈ ఏడాది మరింత ఎక్కువయ్యాయి.

పెరుగుతున్న రోగుల సంఖ్య

గత నెలతో పోల్చుకుంటే ఈనెల 18 నాటికే 25 శాతం ఓపీ సంఖ్య పెరిగింది. 18 రోజులకే సంఖ్య 20,941కి చేరిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సీజనల్ వ్యాధులపై వైద్య ఆరోగ్యశాఖ అంతంతమాత్రంగానే అవగాహన కల్పించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనాలకు సీజనల్ వ్యాధులపై ముందస్తు అవగాహన కల్పించడంలో మున్సిపాలిటీ, పంచాయతీ



కార్యాలయాల మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇకనుంచైనా వానకాలం పూర్తయ్యే వరకు తరచూ మురుగు కాలువలు శుభ్రం చేయడం, తాగునీరు, తీసుకునే ఆహారంపై ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలను విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా వ్యాధులను కొంతమేర కట్టడి చేయవచ్చు. నగరం, మున్సిపాలిటీల్లో నిత్యం ఫాగింగ్ చేయడం, దోమల నివారణ చర్యలు తీసుకోవడం తదితర చర్యలకు ఉపక్రమించాల్సి ఉంది.

ఈసారి మరింత అధికం...

గతేడాది జులైతో పోల్చితే ఈనెలలో కేసుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మాసం ప్రారంభమైన 18 రోజులకే టైఫాయిడ్ కేసులు రెండింతలు పెరగటం గమనార్హం. డెంగీ కేసులు తగ్గాయి.

జాగ్రత్తలు అవసరం..సౌమ్య, ఎండీ ఊపిరితిత్తుల వైద్య నిపుణురాలు

వర్షాకాలంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి. పరిసరాల్లో దోమలు గుడ్లు పెట్టే ప్రాంతాలు లేకుండా చూసుకోవాలి. మురుగు కాల్వల్లో ఆయిల్ బాల్స్ వేయడం, చిన్నచిన్న పాత్రలు, పాత టైర్లు, కొబ్బరి బొండాల్లో నీరు నిలవకుండా చూడాలి. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలి. సాధ్యమైనంత వరకు కాచి చల్లార్చి వడబోసిన నీటినే తాగాలి. చల్లని, ఈగలు వాలిన పదార్థాల జోలికి వెళ్లకూడదు. మూడు రోజులకు మించి జ్వరం ఉంటే వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలి. రక్త కణాలు తక్కువగా ఉంటే ఆసుపత్రిలో చేరాలి. లేదంటే మందులకు లొంగని(డ్రగ్ రెసిస్టెంట్) మలేరియా వచ్చే ప్రమాదం ఉంది. ఈ మలేరియా మెదడుకు వ్యాపించి చనిపోయే ప్రమాదముంది. దగ్గు రెండు వారాలకు మించి ఉంటే తెమడ పరీక్ష చేయించుకోవాలి. మాస్కులు ధరిస్తే మంచిది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి.

# కొందరికే లబ్ధి

జగిత్యాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన బీసీ కుల వృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సాయంపై ఆశలు పెట్టుకున్నా.. కొందరికే దక్కే అవకాశం ఉండగా అర్హులైన వారి ఎంపికలో అధికారులు తలమునకలై ఉన్నారు. తాము చెప్పిన వారికే ఇవ్వాలని అధికార పార్టీ నేతల ఒత్తిడి అధికంగానే ఉంది. ఈనెల 15 వరకే సాయం అందాలని ప్రభుత్వం ప్రకటించినా జిల్లాలో ఇప్పటి వరకు నిధులు రాకపోగా అర్హులైన వారి ఎంపికలోనూ ఆలస్యమవుతోంది. జిల్లాలో రూ.లక్ష సాయం కోసం 17,277 మంది దరఖాస్తు చేసుకోగా 15,663 అర్హులుగా గుర్తించారు. ప్రతి నియోజకవర్గంలో 300 మందికి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించగా జిల్లాలో జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల నియోజకవర్గాల్లో 300 మంది చొప్పున 900 మందికి, చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల, కొడిమ్యాల, వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి, కథలాపూర్ మండలాల్లో మరో 100 మందికి ఇచ్చే అవకాశముంది.

నష్టమే ఎక్కువ..రూ.లక్ష సాయం కోసం లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. జిల్లాలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అధికారులు అర్హులైన వారిని గుర్తించగా అధికార పార్టీ నేతలు సాయం కోసం పేర్లను సిఫారసు చేస్తుండటం తలనొప్పిగా మారింది. అర్హుల జాబితాలో నేతల సిఫారసు చేసిన పేర్లు లేకపోవటంతో ఏం చేయాలో అర్థం కావటం లేదు. కేటగిరీ వారీగా బీసీ-ఏ-8964, బీసీ-బీ-6582, బీసీ-డీ-1286, ఎంబీసీ - 445 దరఖాస్తులు వచ్చాయి. ఓ ఎమ్మెల్యే తానిచ్చిన జాబితానే ఉండాలంటూ అధికారులపై ఒత్తిడి చేస్తుండగా మరో ఎమ్మెల్యే మండలస్థాయి ప్రజాప్రతినిధులకు ఎంపిక బాధ్యత అప్పగించారు. అయితే పట్టణాల్లోని ప్రతివార్డుకు మండలాల్లో ప్రతి గ్రామానికి ఇద్దరు లేదా ముగ్గురికి సాయం అందించనుండటంతో అర్హులై రానివారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. దీంతో ప్రజాప్రతినిధులు వ్యతిరేకత ఎదుర్కోనున్నారు.

రూ.11 కోట్లు అవసరం..జిల్లాలో మొదటి విడత 1100 మందికి పథకం వర్తింపజేయాలంటే రూ.11 కోట్లు అవసరముంటుంది. ఇప్పటి వరకు కేవలం రూ.1.50 కోట్లు మాత్రమే వచ్చినట్లు తెలుస్తోంది. పూర్తిస్థాయిలో నిధులు వస్తే తప్ప లబ్ధిదారులకు ఇచ్చే అవకాశం లేదు. నాలుగైదు రోజుల్లో నిధులు విడుదలతై అర్హులైన లబ్ధిదారులకు సాయం అందించేందుకు కార్యక్రమం ఏర్పాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. మైనారిటీలకు సైతం రూ.లక్ష సాయం ఇవ్వాలని ప్రభుత్వం తాజాగా నిర్ణయించింది. జిల్లాలో ఇప్పటికే ముందస్తుగా మైనారిటీలకు సాయం అందించారు. మైనారిటీ పథకం కోసం సుమారు 900 దరఖాస్తులు రాగా అర్హులైన వారిని లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. 50 మందికి రూ.2 లక్షల చొప్పున, 132 మందికి రూ.లక్ష చొప్పున సాయం అందించారు.

# సర్దుబాటు.. నగుబాటు!



కొత్తగూడెం : కొత్తగూడెం పట్టణంలోని పాతకొత్తగూడెం ఆనందఖని ఇంగ్లిష్ మీడియం స్కూల్ (ప్రభుత్వ ఉన్నత పాఠశాల)లో 338 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. ఇక్కడ సాంఘికశాస్త్రం టీచర్‌ను కేటాయిస్తే సరిపోతుంది. కానీ తెలుగు, హిందీ, గణితం, ఫిజిక్స్ సబ్జెక్టులకు చెందిన ఏడుగురు ఉపాధ్యాయులను కేటాయించారు. వీరంతా సమీప కాంప్లెక్స్, మండలాల వారుకాదు. భద్రాచలం, పినపాక, చర్ల, అన్నపురెడ్డిపల్లి, టేకులపల్లి, రామవరం, గరీబ్‌పేట మండలాల నుంచి రావటం గమనార్హం. 'పాల్వంచ పట్టణం కరకవాగు ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. ఉన్నత పాఠశాలలో ప్రతి సబ్జెక్టుకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలి. ఇక్కడ ప్రస్తుతం పనిచేసేది ముగ్గురే. హిందీ, గణితం, భౌతిక శాస్త్రం ఉపాధ్యాయులు అవసరం. సర్దుబాటులో భాగంగా హిందీ ఉపాధ్యాయుడు మాత్రమే వచ్చారు. గణితం, భౌతికశాస్త్రం ఉపాధ్యాయులు ఇక్కడికి వచ్చేందుకు సుముఖంగా లేరు. సమీప మండలాలు కాకుండా దూర ప్రాంతాల వారిని డిప్యుటేషన్‌పై నియమించటమే దీనికి కారణంగా తెలుస్తోంది.

'మన ఊరు- మన బడి' పేరిట ప్రభుత్వ పాఠశాలలను సర్కారు తీర్చిదిద్దుతోంది. ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుల లేమితో బోధనకు ఇబ్బందులు తలెత్తకుండా సర్దుబాటు చేయాలని ఆదేశించింది. విద్యార్థులు తక్కువ ఉన్న పాఠశాలల్లో అదనంగా ఉన్న ఉపాధ్యాయులను సమీపంలోని కాంప్లెక్స్ లేదా మండల పరిధిలోని పాఠశాలల్లో ఖాళీల భర్తీ కోసం డిప్యుటేషన్‌పై పంపించాలని సూచించింది. ఈ ప్రక్రియను మండల స్థాయుల్లో ఎంఈఓలు నిర్వహించారు. డీఈఓ కార్యాలయం కేంద్రంగా సర్దుబాటు పైరవీలు జోరుగా జరిగాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు నిబంధనలకు విరుద్ధంగా కోరుకున్నచోట సర్దుబాటు చేయించుకున్నారు. మండలాలు దాటి కావాల్సినచోట కుర్చీ వేయించుకున్నారు. మరికొందరు ఉపాధ్యాయులను అధికారులు సమీప కాంప్లెక్స్, మండల పరిధిలో కాకుండా దూర మండలాలకు డిప్యుటేషన్‌పై వెళ్లాలని ఆదేశించటం గమనార్హం.

ఇష్టారాజ్యంగా డిప్యుటేషన్లు..

జిల్లా వ్యాప్తంగా ఈనెల 18న సర్దుబాటు పేరిట 134 మంది ఉపాధ్యాయులను అటూఇటూ మార్చారు. ఇప్పటికే 80 మంది తమకు కేటాయించిన స్థానాలకు చేరుకున్నారు. సుముఖంగా లేని 54 మంది పాత స్థానాల్లోనే కొనసాగుతున్నారు. డీఈఓ కార్యాలయంలో ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియను పర్యవేక్షించాల్సిన విభాగం అధికారి, సూపరింటెండెంట్‌కు కనీస సమాచారమివ్వకుండా ఇష్టారాజ్యంగా మార్చారనే వాదనలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధ్యాయ సంఘాల నాయకులు పలువురు తమ పలుకుబడి ఉపయోగించుకొని కోరుకున్నచోటుకు సర్దుబాటు చేయించుకున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మనస్తాపంతో సెలవు పెట్టుకోవాల్సి వచ్చిందని సంబంధిత విభాగానికి చెందిన ఓ అధికారి ఎదుట వాపోయారు. గతేడాది 189 మంది సర్దుబాటు ప్రక్రియలోనూ కొందరు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని సమాచారం. ఇప్పటికైనా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు ఉపాధ్యాయులు కోరుతున్నారు.

పూర్వ కలెక్టర్ అనుదీప్ ఆదేశాల మేరకు సర్దుబాటు చేశాం. ఎలాంటి పైరవీలు జరగలేదు. కొన్నిచోట్ల అదనంగా నియమించిన ఉపాధ్యాయులను తిరిగి ఖాళీగా ఉన్నచోట్లకు పంపించాం.

సోమశేఖరశర్మ, డీఈఓ

# బావుల పరిహారంలో పరిహాసం



కొత్తగూడెం :జాతీయ రహదారి నిర్మాణంలో భూములు పోయాయి. వాటితోపాటు అందులోని బావులు, బోర్లు, పైపులైన్లు సైతం కోల్పోవాల్సి వచ్చింది. జీవనాధారం కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న రైతులు తమకు పరిహారంలోనూ అన్యాయం జరిగిందని ఆవేదన చెందుతున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నిర్లక్ష్యం పేద రైతుల పాలిట శాపమైంది. పక్కనే ఉన్న కొణిజర్ల మండలంలో పరిహారం ఒక విధంగా.. చింతకాని మండలంలో మరో విధంగా ఇవ్వటం సరికాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారి ఏర్పాటు వల్ల రైతులు భూములతో పాటు వ్యవసాయ బావులు, బోర్లు, పైపులైన్లు నష్టపోవాల్సి వస్తోంది. వాటికి సంబంధించిన సర్వేతో పాటు పరిహార జాబితా తయారు చేసే బాధ్యత ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు ప్రభుత్వం అప్పగించింది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సర్వే సక్రమంగా చేయకపోవటం వల్ల పరిహారంలో తమకు అన్యాయం జరిగిందని రైతులు వాపోతున్నారు. చింతకాని మండలం బస్వాపురం రెవెన్యూ, కొణిజర్ల మండలం దుద్దెపూడి, గోపతి, మునగాలకు చెందిన 62 మంది రైతులకు బోర్లు, బావులు, పైపులైన్ల కింద రూ.1.62 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందజేసింది. చింతకాని మండలం కొదుమూరు, వందనం గ్రామాలకు చెందిన 17 మంది రైతులు బోర్లు, బావులు నష్టపోయినందుకు ప్రభుత్వం రూ.26లక్షలు చెల్లించి చేతులు దులుపుకొంది.

మచ్చుకు కొన్ని..

కొణిజర్ల మండలం గోపతికి చెందిన కాంసాని అప్పయ్య పొలంలో ఉన్న బావికి పరిహారం కింద ఎన్‌హెచ్ అధికారులు రూ.6.85 లక్షలు అందజేశారు. చింతకాని మండలం కొదుమూరు వాసి కూచిపూడి వెంకటేశ్వర్లు పెద్ద వ్యవసాయ బావి, పైపులైన్లకు కలిపి రూ.1.18 లక్షలు పరిహారంగా అందజేశారు. వీరిద్దరూ వరుసకు మామా అల్లుళు కావటం గమనార్హం. ఒకే పరిమాణం ఉన్న బావులకు నష్టపరిహారం విషయంలో అన్యాయం జరిగిందని వెంకటేశ్వర్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

కొణిజర్ల మండలం గోపతికి చెందిన సవాళ్ల లాలయ్యకు రూ.8.79 లక్షలు, మారగాని లక్ష్మీనారాయణకు రూ.7.91 లక్షలు, మునగాల గ్రామానికి చెందిన జౌగు నాగరాజుకు రూ.7.58 లక్షలు పరిహారంగా ఎన్‌హెచ్ అధికారులు అందజేశారు. చింతకాని మండలం కొదుమూరు, బస్వాపురం రైతులకు మాత్రం రూ.15 వేల నుంచి గరిష్ఠంగా రూ.2.37 లక్షలు అందజేయటం గమనార్హం.

భూమిలో ఉన్న పైపులైన్లకు పరిహారం అందించే విషయంలోనూ తమకు అన్యాయం జరిగిందని పలువురు రైతులు వాపోతున్నారు.

నా వ్యవసాయ భూమిలో ఒక పెద్ద బావి ఉంది. అందులో 400 అడుగుల లోతు బోరు కూడా వేశాం. ఈ బావికి అనుసంధానంగా భూమిలో పైపులైన్ ఉంది. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సర్వే సక్రమంగా చేయకపోవటం వల్ల రూ.9.50 లక్షల పరిహారం రావాల్సి ఉండగా కేవలం రూ.1.18లక్షలు మాత్రమే వచ్చాయి. ఈ విషయమై ఇప్పటికే ఎమ్మెల్యే భట్టి, కలెక్టర్, ఆర్డీఓకు ఫిర్యాదు చేశాం. అందుకే అధికారులు మళ్లీ సర్వే చేశారు. కలెక్టర్ స్పందించి పక్క మండల రైతులకు ఇచ్చినట్లే పరిహారం ఇప్పించి న్యాయం చేయాలి.

కూచిపూడి వెంకటేశ్వర్లు, రైతు, కొదుమూరు

ఇప్పటికే అనేకసార్లు సర్వే చేశాం. బావులు, పైపులైన్ల విషయంపై ఫిర్యాదులు అందటంతో ఇటీవల మరోసారి సర్వే చేసి ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాం. రైతులను న్యాయం జరిగేలా చూస్తాం. రహదారి కింద ఉన్న పైపులైన్లకే నష్టపరిహారం ఇవ్వాలన్న ఆదేశాలు ఉన్నాయి. కొణిజర్ల మండలంలో పరిహారం గురించి వివరాలు తెలుసుకుంటా. డి.నరసింహారావు, డీఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్

# వ్యాధుల కాలం.. అప్రమత్తతే ఔషధం

గోదావరిఖని : తీవ్రమైన ఎండల నుంచి ఒక్కసారిగా ఎడతెరపి లేని వర్షాలతో వాతావరణంలో వస్తున్న మార్పులు ప్రజల ఆరోగ్యంపై ప్రభావాన్ని చూపిస్తుంటాయి. ప్రధానంగా తాగునీరు కలుషితంతో పాటు కాలనీల్లో మురుగు దుర్గంధం, పందుల విహారం, దోమల జైత్రయాత్ర ఆయా ప్రాంత వాసులను మంచం పట్టిస్తున్నాయి. ఇప్పటికే విషజ్వరాల బారిన పడిన వారితో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. రామగుండం నగరపాలకవర్గం నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, విషజ్వరాల విజృంభణను అడ్డుకునేలా పటిష్ఠ చర్యలు తీసుకోవాల్సి ఉంది.

పేరుకుపోతున్న చెత్త నిల్వలు వర్షాకాలానికి ముందుగానే ప్రధాన మురుగు కాలువల్లో పూడిక తీయడం, శిథిలమైన కాలువలకు మరమ్మతులు చేయించాల్సి ఉంది. రామగుండం నగరపాలికలో ఇప్పటి వరకు అలాంటి చర్యలేం లేవు. ఇంటింటికీ చెత్త సేకరణ అటకెక్కడంతో నగరంలోని వివిధ ప్రాంతాల్లో రోడ్లపైనే చెత్త పడేస్తున్నారు. మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్త నిల్వలను తొలగించకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. కొన్ని చోట్ల ప్రధాన మురుగు కాలువల గోడలు కూలి ప్రవాహానికి అడ్డుపడుతున్నాయి. ఖాళీ స్థలాల్లోని నిల్వ నీటిని తొలగించడం, వీలుకాని పక్షంలో అందులో ఆయిల్ బాల్స్, గంబూషియా చేపలను వదులుతూ దోమల లార్వా వృద్ధిని అరికట్టాల్సి ఉంది.

వైద్య ఆరోగ్య శాఖ చర్యలు

సాధారణంగా వర్షాకాలంలో విజృంభించే అంటువ్యాధుల నివారణకు వైద్య ఆరోగ్య శాఖ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుంది. ఇప్పటికే జిల్లా పాలనాధికారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసి పరిస్థితులను సమీక్షిస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించేలా పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఇంటింటికీ తిరుగుతూ వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ ఆయా ఇళ్లల్లో నిల్వ నీరు లేకుండా చూసేందుకు 20 మందిని నియమించారు. వీరు ప్రతిరోజు 100 ఇళ్లను సందర్శించి అవసరమైన చర్యలు తీసుకుంటారు. జిల్లాలోని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు, వైద్య సిబ్బంది ఆయా ప్రాంతాల్లో విషజ్వరాలు ప్రబలకుండా జాగ్రత్తలు వహించడంతో పాటు అవసరమైన చికిత్స అందించనున్నారు. గతంలో డెంగీ, మలేరియా కేసులు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రతి డ్రైడే నిర్వహణను కొనసాగించనున్నారు.

అవగాహన కల్పిస్తున్నాం వర్షాకాలంలో ప్రబలే వ్యాధులపై ప్రజల్లో అవగాహన కలిగిస్తాం. ఆయా ప్రాంతాల్లో వ్యాధుల నివారణకు తాము తీసుకునే చర్యలకు ప్రజలు సహకరించాలి. ఎవరికివారుగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతో అంటువ్యాధులు సగానికి పైగా తగ్గుతాయి. కాచిచల్లార్చిన నీటిని తాగడం, వేడిగా ఉన్న ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలి. ఏమాత్రం నలతగా అనిపించినా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి చికిత్స తీసుకోవాలి. డాక్టర్ ప్రమోద్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

# సహా చట్టంపై చిన్నచూపు

ఖమ్మం : జిల్లాలో సమాచార హక్కు(సహ) చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. సహ చట్టం-2005 కచ్చితంగా అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెపుతున్నా జిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయం వెలుపల గోడపై చట్టం వివరాలు, అధికారుల పేర్లు వెల్లడిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలి. కావాల్సిన సమాచారం ఎవరికి దరఖాస్తు చేయాలి, ఎన్ని రోజుల్లో సమాచారం ఇస్తారు.. కింది కార్యాలయంలో సమాచారం ఇవ్వకుంటే పైఅధికారి ఎవరికి అప్పీల్ చేసుకోవాలో తెలిపేలా అధికారుల పేర్లు, హోదా, ఫోన్ నెంబర్ సహా తెలుపుతూ కార్యాలయం వెలుపల గోడపై బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. సహాయ పౌర సమాచార అధికారి, పౌర సమాచార అధికారి, అప్పిలేట్ అథారిటీ అధికారుల పేర్లు, హోదా వంటి వివరాలు బోర్డుపై రాయాలి.

కొత్త సముదాయంలో ఇలా...

ఖమ్మంలో జనవరి 18న ప్రారంభించిన ఐడీఓసీ భవనంలో 37 శాఖల ప్రభుత్వ కార్యాలయాలు పని చేస్తున్నాయి. ఆయా శాఖల జిల్లాస్థాయి



అధికారులు, కార్యాలయాలు కలెక్టరేట్ నుంచి పని చేస్తుండగా ఏ ఒక్కదాని గోడపైనా సహ చట్టం బోర్డులు నేటి వరకు ఏర్పాటు చేయలేదు. రెవెన్యూ, డీఆర్డీఏ, వ్యవసాయ, సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, మహిళా, శిశు సంక్షేమం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డీఈవో, డీఎంహెచ్ఓ, గనుల శాఖ సహా 37 ప్రభుత్వ శాఖల కార్యాల యాలు కొత్త కలెక్టరేట్ భవనంలో కొలువుదీరాయి. సహ చట్టం ప్రకారం ఎవరికి దరఖాస్తు చేయాలనే బోర్డులు ఎక్కడా లేవు. కొత్త కలెక్టరేట్‌కు రాకముందు పాత కార్యాలయాల్లో ఉండేవి. ప్రజలకు ఆయా కార్యాలయాల్లో దరఖాస్తులు అందించాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు.

# కుక్కల సంతతి నియంత్రణపై దృష్టేదీ?

పాల్వంచ : ఓ వైపు వీధి కుక్కలు దాడులతో స్వైర విహారం చేస్తున్నాయి. మరోవైపు వాటి సంతతి నియంత్రణలో పురపాలికలు మీనమేషాలు లెక్కిస్తున్నాయి. కుక్కల సంతతి నివారణ పేరిట ఏటా చేస్తున్న ఖర్చు రూ.కోట్లల్లో ఉండటం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్‌లో వీధి కుక్కల దాడిలో నాలుగేళ్ల బాలుడు మృత్యువాతపడిన ఘటనను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. సమస్య నివారణపై దృష్టి కేంద్రీకరించాలని పురపాలికల అధికారులకు ఇటీవల ఆదేశాలిచ్చింది. భద్రాద్రి కొత్తగూడెంలోని పురపాలికల్లో సమస్య తీవ్రతపై కథనం.కొత్తగూడెం, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు పురపాలికల్లో కుక్కల సంతతి నియంత్రణ ప్రక్రియ మ.మ.



అనిపిస్తున్నారు. జవాన్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా శునకాలను పట్టి.. కొత్తగూడెంలోని యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ (ఏబీసీ) కేంద్రాలకు తరలించి శస్త్రచికిత్సలు, యాంటీ రేబిస్ ఇంజక్షన్లు వేయించాలి. ఇందులో భాగంగా నాలుగు పురపాలికల్లో సిబ్బంది 7,340 వీధికుక్కలను గుర్తించి సమాచారమిచ్చారు. ఇప్పటి వరకు కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల్లోని 2,395 శునకాలను ఏబీసీ కేంద్రానికి తరలించి కు.ని. శస్త్రచికిత్సలు పూర్తిచేశారు. ఇందుకోసం ఒక్కో కుక్కకు రూ.1,400 చొప్పున నిర్వాహకులకు అధికారులు చెల్లిస్తున్నారు. వీటికి వాహన ఛార్జీలు అదనం. ఎక్కడ్నుంచి తరలించారో శస్త్రచికిత్స అనంతరం అక్కడే వదిలేస్తారు. ఇల్లెందు, మణుగూరు మున్సిపాలిటీల్లో ఈ ప్రక్రియ ఇంకా మొదలుపెట్టలేదు.

# ఉద్యాన పంటలకు ఉపాధి ఊతం!

మహబూబాబాద్ : కొన్ని సంవత్సరాలుగా ఉద్యాన పంటల సాగుకు రాయితీలు లేక ప్రోత్సాహం కరవైన పరిస్థితుల్లో తాజాగా పండ్ల తోటల పెంపకానికి ఉద్యాన శాఖతో పాటు గ్రామీణ ఉపాధి హామీ పథకం కూడా చేయూతనివ్వనుంది. ఈ మేరకు జిల్లాలో పండ్ల తోటల పెంపకానికి మొక్కలు, బిందు సేద్య పరికరాలను రాయితీలపై అందించేందుకు జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ రైతుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

జిల్లాలో 1,435 ఎకరాల్లో..జిల్లాలో 1,435 ఎకరాల్లో వివిధ పండ్ల తోటలను పెంపకాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. మామిడి, జామ, నిమ్మ, దానిమ్మ, మునగ, సపోటా, బత్తాయి, డ్రాగన్ ఫ్రూట్, సీతాఫలం తదితర తోటలు అంతేగాక కొబ్బరి మొక్కల పెంపకానికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహం అందించనుంది.

వీరు అర్హులు..ఉపాధి హామీ జాబ్ కార్డును కలిగి ఉండాలి. అనువైన భూమి, నీటి సౌకర్యం ఉండాలి. 5 ఎకరాల లోపు భూమి కలిగిన ఎస్సీ, ఎస్టీ ,చిన్న, సన్నకారు రైతులు అర్హులు.

నాలుగేళ్ల వరకు రాయితీలు

మొక్కలు నాటి వాటికి ఊతం ఇచ్చినందుకు, ఎరువులు వేసినందుకు ప్రతి మొక్కకు రూ.50, నిర్వహణకు ప్రతి మొక్కకు రూ.10 రాయితీ సదుపాయం ఉంటుంది. తోట నాటిన సంవత్సరం నుంచి నాలుగేళ్ల వరకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇస్తారు.

అర్హులు దరఖాస్తు చేసుకోవాలి..- కె.సూర్యనారాయణ, జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ అధికారిజిల్లాలో ఈ పథకానికి అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలి. సమీప పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, ఈసీ, ఏపీఓ, వ్యవసాయ విస్తరణ అధికారి, ఉద్యాన అధికారి, మండల వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, ఎంపీడీఓ, మండల పంచాయతీ అధికారి తదితరులను సంప్రదించి ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలి.

# కోరుట్లకు ఓడీఎఫ్ ++

కోరుట్ల : స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా కోరుట్ల పట్టణంలో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణం.. బహిరంగ ప్రదేశాల్లో విసర్జన రహిత పట్టణంగా గుర్తింపు పొందింది. కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు అందుకోవడంతోపాటు ఓడీఎఫ్ ప్లస్ ప్లస్ అవార్డు దక్కించుకుంది. పట్టణంలో మొత్తం 16,000 ఇళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్నాయి. ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాల్లో ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. వ్యర్థాలను శుద్ధి చేసేందుకు మున్సిపల్ ఆధ్వర్యంలో ఏసుకోనిగుట్ట వద్ద ఏడాది కిందట వ్యర్థాల శుద్ధికరణ కేంద్రం (ఎస్ఎఫ్ టీపీ) ప్లాంట్‌ను నిర్మించారు. గతంలో వ్యర్థాలు ఆరుబయట పడేసేవారు. ఎస్ఎఫ్‌టీపీ ప్లాంట్ నిర్మాణంలో మల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడేయవద్దని సెప్టిక్ క్లీనర్ ట్యాంకర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. పట్టణంలో నాలుగు సెప్టిక్ క్లీనర్ వాహనాలుంటాయి. వీరికి ప్రత్యేక లైసెన్స్‌లు జారీ చేశారు. వాహన నిర్వాహకులకు ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. వీరు నిత్యం ఇళ్లలోనుంచి తీసే మలంను ఎస్ఎఫ్‌టీపీకి అప్పగించేలా పకడ్బందీ చర్యలు చేపట్టారు. నెలకు సుమారు 15-25 ట్యాంకుల మలంను ఎస్ఎఫ్‌టీపీకి తరలిస్తున్నారు. ప్రతి ఇంటి మరుగుదొడ్డికి, ప్రజామరుగుదొడ్లకు, సెప్టిక్ క్లీనర్ వాహనాలకు జియో ట్యాగింగ్ చేయించారు. ప్రతి 3 ఏళ్లకోకసారి తప్పనిసరిగా మరుగుదొడ్లను శుభ్రం చేయించుకోవాలని ప్రజలకు అవగాహన




కల్పింస్తున్నారు.

ప్రజా మరుగుదొడ్లపై పర్యవేక్షణ

పట్టణంలో ఎక్కువగా ప్రజలు సంచరించే ప్రదేశాల్లో మున్సిపల్ ఆధ్వర్యంలో 8 చోట్ల ప్రజా మరుగుదొడ్లను నిర్మించారు. కొత్తబస్టాండ్, సాయిబాబా ఆలయం, ప్రభుత్వ ఆసుపత్రి, రిజిస్ట్రేషన్ కార్యాలయం, నందిచౌక్, ఏఖీన్‌పూర్ బస్టాండ్, అల్లమయ్యగుట్ట, మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. వీటిని నిత్యం శానిటేషన్ సిబ్బందితో శుభ్రం చేయిస్తున్నారు. ప్రజా మరుగుదొడ్లలో అడ్మిషన్, విజటర్, కాంప్లెంట్, ఫీడ్‌బ్యాక్ ఇలా నాలుగు రిజిస్టర్లను ఏర్పాటు చేసి ప్రతి అంశం నమోదు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజా మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకురావడంతో పట్టణంలో ఆరుబయట మల, మూత్ర విసర్జన తగ్గి ప్రజల ఇబ్బందులు తొలగిపోయాయి.

టోల్‌ఫ్రీ నంబర్‌తో..కోరుట్ల పట్టణంలో మరుగుదొడ్లు శుభ్రం చేయించుకునే వారు నేరుగా మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టోల్‌ఫ్రీ నెంబర్ 14420కు ఫోన్ చేస్తే వెంటనే వారి వివరాలు సేకరించి సెప్టిక్ క్లీనర్ వాహనాలను పంపిస్తారు. వాహనదారులు వెళ్లి శుభ్రం చేసి మలంను ఎస్ఎఫ్‌టీపీ ప్లాంట్‌కు అప్పగించేలా చూస్తారు. టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేసుకున్న ఫిర్యాదును అధికారులు జియో ట్యాగింగ్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఇలా గత కొన్ని నెలలుగా పట్టణంలో మలం శుద్ధికరణ సజావుగా జరుగుతుంది. ఎస్ఎఫ్‌టీపీ ప్లాంట్‌లో మలంను శుద్ధి చేసి ఎరువు తయారు చేస్తున్నారు. ఇలా తయారు చేసిన ఎరువును హరితహారం మొక్కలకు వినియోగిస్తున్నారు.

జాతీయస్థాయిలో మరోమారు గుర్తింపు

కోరుట్ల మున్సిపల్‌కు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించింది. మున్సిపల్ అధికారుల, సిబ్బంది కృషితో ఇప్పటికే రెండు జాతీయస్థాయి అవార్డులు దక్కాయి. ఓడీఎఫ్ ప్లస్ ప్లస్‌తో మూడోసారి అవార్డు దక్కింది. పట్టణంలో తడి, పొడి చెత్త సేకరణతో పాటు ఆరుబయట మల విసర్జన రహిత పట్టణంగా సంపూర్ణ పారిశుధ్య సాధనకు నిరంతరం కృషి చేస్తున్నాం. కోరుట్లను రాష్ట్రంలోనే ఉత్తమ మున్సిపల్‌గా తీర్చిదిద్దుతున్నాం.అయాజ్, కమిషనర్

# అదనపు మోత!

గోదావరిఖని : విద్యుత్తు పంపిణీ సంస్థ కొత్త రకం వసూళ్లకు తెరలేపింది. సాధారణ బిల్లుతో పాటు ఏసీడీ కింద కొత్త రకం ఛార్జిలు వసూలు చేస్తుంది. డిసెంబరు నెల వినియోగించిన విద్యుత్తు బిల్లును జనవరి నెలలో వినియోగదారులకు అందజేసింది. అందులో ఏసీడీ డ్యూ పేరుతో బిల్లులో అదనంగా ముద్రించింది. తప్పనిసరిగా విద్యుత్తు బిల్లుతో పాటు ఏసీడీ డ్యూ చెల్లించాలని విద్యుత్తు అధికారులు వెల్లడిస్తున్నారు. గతేడాది వినియోగదారుల నుంచి అభివృద్ధి ఛార్జిల పేరుతో అదనంగా బిల్లులు వసూలు చేసిన విద్యుత్తు పంపిణీ సంస్థ ఈ ఏడాది మొదటి నెలలోనే ఏసీడీ డ్యూ పేరుతో మరోసారి అదనపు వసూళ్లకు రంగం సిద్ధం చేసింది. గతంలో 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్తు వినియోగించుకున్న వినియోగదారులకు మాత్రమే ఏసీడీ ఛార్జిలు వసూలు చేసే వారు. ఈసారి ఆ పరిమితిని ఎత్తివేశారు. ప్రస్తుతం విద్యుత్తు వినియోగదారులైతే చాలు.. ఏసీడీ రూపంలో బాధుడుకు సిద్ధమైంది. సర్వీసు సామర్థ్యం కంటే అధికంగా విద్యుత్తు వినియోగించే వారికి తప్పనిసరి చేసింది.

మరో రకం బాదుడుగత ఏడాది కూడా విద్యుత్తు వినియోగదారులపై అదనపు బారం మోపింది. గృహ వినియోగదారులకు యూనిట్‌కు 50 పైసలు, వాణిజ్య వినియోగదారులకు యూనిట్‌కు రూపాయి చొప్పున పెంచారు. దీంతో ఒక్కో వినియోగదారునికి సాధారణంగా వచ్చే బిల్లు కంటే రూ. 400 నుంచి రూ. 500 వరకు అదనంగా బిల్లులు చెల్లించారు. దీంతో పాటు కస్టమర్ ఛార్జిలను కూడా వసూలు చేశారు. అనుమతి పొందిన లోడ్ కంటే అధికంగా విద్యుత్తు వినియోగించిన వినియోగదారులకు డెవలప్‌మెంట్ ఛార్జిలు విధించారు. దీంతో ఒక్కొక్కరికి రూ. 2 వేల నుంచి రూ. 6 వేల వరకు అదనంగా చెల్లించాల్సి వచ్చింది. తాజాగా ఏసీడీ పేరుతో మరో రకం బాదుడుకు సిద్ధం చేశారు.

ఏసీడీ అంటే..

ఏసీడీ అంటే అడ్వాన్స్ కన్జప్షన్ డిపాజిట్. ఇది చాలా మంది విద్యుత్తు వినియోగదారులకు అర్థం కావడం లేదు. సర్వీసు తీసుకున్న సమయంలో వారు వినియోగించే విద్యుత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఒకటి లేదా రెండు కిలోవాట్ల సామర్థ్యంతో కనెక్షన్ తీసుకుంటారు. దాని ప్రకారం అధికారులు డిపాజిట్ తీసుకుని మీటర్లు అమర్చుతారు. దాని కంటే ఎక్కువగా విద్యుత్తు వినియోగించినట్లు తేలితే ఏసీడీ డిపాజిట్‌ను పెంచుతారు. గతంలో అయితే నెలకు 300 యూనిట్లు దాటితేనే ఏసీడీ కింద వసూలు చేసేవారు. ప్రస్తుతం అందరికీ ఈ ఏసీడీ డబ్బులు తప్పడం లేదు. ఉదాహరణకు సర్వీసు పొందిన వినియోగదారుడు ఏడాదికి 1,200 యూనిట్ల విద్యుత్తు వినియోగించుకోవాలి. 1,400 యూనిట్ల విద్యుత్తు వినియోగించుకుంటే 200 యూనిట్లకు సంబంధించిన లెక్కలు చేసి ఏసీడీ డిపాజిట్ ఛార్జిలను విధిస్తారు. దాని ప్రకారం ఈ ఏడాది మొదటి బిల్లులోనే ప్రతి ఒక్కరికి ఏసీడీ జమ చేసి బిల్లులు తయారు చేశారు.

# క్రమబద్ధీకరణకు మోక్షమెన్నడు?



పెద్దపల్లి : తెల్ల కాగితాలపై విక్రయ ఒప్పందాలు రాసుకున్న వ్యవసాయ భూముల క్రమబద్ధీకరణకు ఎడతెగని నిరీక్షణ తప్పడం లేదు. వీటికి భూ హక్కుల చట్టబద్ధత ప్రశ్నార్థకంగా మారింది. 2014 జూన్ 2 కంటే ముందు సాదాబైనామా కింద కొనుగోలు చేసిన భూములకు పట్టా హక్కులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. సాదాబైనామా కింద కొనుగోలు చేసిన భూములకు చట్టబద్ధత కోసం 2020 నవంబరు 10 వరకు గడువు విధించడంతో ఉమ్మడి జిల్లాలో 1,12,517 మంది దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా పెద్దపల్లి జిల్లాలో 35,580, అత్యల్పంగా రాజన్న సిరిసిల్లలో 15,056 నమోదయ్యాయి. 2016లో తొలిసారిగా అవకాశం కల్పించడంతో వేలాది మంది రైతులు లబ్ధి పొందారు. కాగా రెండేళ్లుగా సాదాబైనామా భూపత్రాల జారీలో అడ్డంకులు తొలగడం లేదు. తమ దరఖాస్తులకు మోక్షం లేకపోగా, ధరణి పోర్టల్‌లో నమోదైన సమాచారంతో భూములు చేతులు మారుతున్నాయని బాధితులు ఆందోళన చెందుతున్నారు.

ఆంక్షల తిరకాసు

భూ రికార్డుల యాజమాన్య హక్కుల(ఆర్వోఆర్) చట్టంలో సాదాబైనామాల క్రమబద్ధీకరణకు అవకాశం లేకపోవడంతో 1971 ఆర్వోఆర్ చట్టంలోని క్లాజ్‌లను చేరుస్తూ, ఆర్డినెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నూతన రెవెన్యూ చట్టంలో క్రమబద్ధీకరణకు సంబంధించి విధి విధానాలు లేవు. కొత్త చట్టాన్ని సవరించాలనే ప్రయత్నం ముందుకు సాగడం లేదు. భూ హక్కులు పొందేందుకు వివిధ ఆంక్షలు బాధితులకు శరాఘాతంగా మారాయి. చట్టబద్ధత కల్పిస్తే 5 ఎకరాల్లోపు వ్యవసాయ భూములను ఉచితంగా క్రమబద్ధీకరించనున్నారు. తహసీల్దారు కార్యాలయాల్లో పట్టా మార్పిడి ఉంటుంది.

పొంచి ఉన్న ప్రమాదం

రెవెన్యూ చట్టం ఆధారంగా ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చి భూముల క్రయవిక్రయాలు సాగిస్తున్నారు. ఏళ్ల కిందట కొనుగోలు చేసిన భూములు ఆన్‌లైన్‌లో సదరు పట్టాదారు పేరిటే కొనసాగుతున్నాయి. యాజమాన్య హక్కుల మార్పిడి జరగకపోవడంతో పాత యాజమానుల వారసులు ధరణి పోర్టల్‌లోని సమాచారం ఆధారంగా భూములను విక్రయించే ప్రమాదం ఉంది. ఈ వెసులుబాటుతోనే రికార్డుల్లో పేర్లు మారుతున్నాయని బాధితులు ఆందోళన చెందుతున్నారు. భూములను సాగు చేసుకుంటూ ప్రతిఫలం అనుభవిస్తున్నప్పటికీ పట్టా హక్కులు లభించడం లేదు.

తప్పని ఎదురుచూపులు

గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులను కొన్ని ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు మీసేవ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని పరిశీలించారు. ఇదే అదనుగా విధుల నుంచి తొలగించిన కొందరు అధికారులు రహస్యంగా పరిశీలిస్తున్నారని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు వచ్చాయి. వారిని మందలించడంతో పాటు పరిశీలన ప్రక్రియ నిలిపివేయాలని ఆదేశించారు. గ్రామ స్థాయిలోని వీఆర్వోలను పలు శాఖలకు సర్దుబాటు చేశారు. చట్టాన్ని సవరించిన తర్వాత క్రమబద్ధీకరణ చేపడితేనే ఇలాంటి సమస్యలు తొలగిపోతాయని రెవెన్యూ అధికారులు భావిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో దరఖాస్తులు

పెద్దపల్లి: 35,580
రాజన్న సిరిసిల్ల: 15,056
కరీంనగర్: 26,871
జగిత్యాల: 35,010

పథకాలు అందక ఆర్థిక ఇబ్బందులు

తెల్ల కాగితంపై రాసుకున్న ఒప్పందంతో ఎకరం భూమిని కొనుగోలు చేశాను. రెండేళ్ల కిందట పట్టా హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్నా. అన్ని ధ్రువపత్రాలను సమర్పించాను. రైతుబంధు, పంట రుణం అందక ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పెట్టుబడి అవసరాలకు అప్పు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.
బోగిరి కిష్టయ్య, సుల్తానాబాద్

భూమి ఉన్నా పట్టా హక్కులు లేవు..

గ్రామంలోని ఒక సర్వే నంబర్‌లో సాదాబైనామాతో 30 గుంటలు కొనుగోలు చేశాను. పట్టా కోసం దరఖాస్తు చేసుకున్నా. భూమి అమ్మిన వ్యక్తి వాంగ్మూలం ఇచ్చాడు. ఏళ్ల తరబడి హక్కుల కోసం ఎదురు చూస్తున్నా. భూమి ఉన్నా పట్టా హక్కులు లేవు. ఏ ఇతర లావాదేవీలకు పని చేయడం లేదు.గుడెసె విష్ణు, వట్టెంల, వేములవాడ గ్రామీణ మండలం

# విద్యుత్తు సామగ్రిపై వివాదం



కరీంనగర్ : విద్యుత్తు అధికారుల ఉదాసీనత స్మార్ట్‌సిటీ పనుల్లో కొత్త పంచాయితీ తీసుకొచ్చింది. కరీంనగర్ కార్పొరేషన్‌లో విద్యుద్దీకరణ పనులను ఆకర్షణీయంగా మార్చే తంతులో అసలు తిరకాసు తాజాగా తెరమీదకొచ్చింది. కొన్నేళ్లుగా చేపడుతున్న పనుల్లో భాగంగా తొలగించిన ఇనుప స్తంభాలు తమవేనంటూ విద్యుత్తు శాఖ అధికారులు చర్యలకు దిగడం ఇప్పుడు దుమారానికి తావిస్తోంది. గుత్తేదారు కూడా పోలీసులను ఆశ్రయించడంతో ఈ వివాదం పెరుగుతోంది.

ఆలస్యంగా మేల్కొన్న యంత్రాంగం

ఎప్పటికప్పుడు తీసేసిన వాటిని గుత్తేదారుల చెంతన పెట్టుకుంటుండగా.. ఇన్నాళ్లు తమకేం పట్టనట్లు వ్యవహరించిన అధికారులు సదరు గుత్తేదారు గోదామును రెండ్రోజుల కిందట స్వాధీనపర్చుకుంటున్నట్లు సీజ్ చేశారు. పాత ఉపకరణాలన్నీ తిరిగి తమ శాఖకు అప్పగించాల్సిందేనని యంత్రాంగం చర్యలకు ఉపక్రమించారు. అభివృద్ధి పనులు చేపట్టడం.. కొత్తవాటిని అమర్చడం వరకే గుత్తేదారుల బాధ్యత అని.. పాతవాటిని విధిగా తమకు అప్పగించాల్సిందేననేలా విద్యుత్తు అధికారులు తేల్చిచెబుతున్నారు.

గొడవ మొదలైంది ఇలా..ఇంతవరకు భాగానే ఉన్నా.. అసలు చిక్కు వర్క్ ఆర్డర్లను తీసుకోకపో వడంతోనే తలెత్తింది. సెక్షన్ అధికారి విద్యుత్తు సంస్థకు చెందిన పాత సామగ్రిని.. జరిగే పనులను పరిశీలించాలి. పనులు శరవేగంగా జరగాలనే స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ అధికారులు ఒత్తిడి తెచ్చారు. మరో వైపు అభివృద్ధి జరుగుతున్నా.. వర్క్‌ఆర్డర్లను ఏ అధికారి తీసుకోలేదు. కాలక్రమంగా ఏఈలు సహా ఉన్నతాధికారులు బదిలీ అవడం, కొత్త అధికారులు రావడంతో అసలు కథ బయటపడింది. ఏ ఒక్క చోట కూడా తొలగించిన ఉపకరణాలు విద్యుత్తు శాఖ పరిధిలోకి రాకపోవడంతో గందరగోళమనే పరిస్థితి నెలకొంది. పనుల తొందరలో నిబంధనలకు పాతరేసిన తీరును తెలుసుకున్న యంత్రాంగం దిద్దుబాటు చర్యలకు దిగింది. ఇందులో భాగంగానే ఓ గుత్తేదారు గోదాములోని సామగ్రిని స్వాధీన పర్చుకునే ప్రయత్నం చేయడంతో గొడవ ముదిరింది.

తొలగించిన స్తంభాల విషయంలో గందరగోళం

2017 నుంచి నగరంలోని ప్రధాన రహదారుల వెంబడి గతంలో ఏర్పాటై ఉన్న నియంత్రికలు, ఎత్తు తక్కువగా ఉన్న ఇనుప స్తంభాలను తొలగించి వాటి స్థానంలో ఎత్తైన స్తంభాలు, టవర్లను నిర్మించాలని స్మార్ట్‌సిటీ పర్యవేక్షణ అధికారులు భావించారు. అన్ని వైపులా ఏకసారూప్యతతో కూడిన వ్యవస్థ ఉండాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియకు సిద్ధమయ్యారు. ఇందుకు టెండర్లు పిలవగా హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థ పనులు చేపట్టే బాధ్యత తీసుకుంది. టర్న్‌కీ పద్ధతిలో భాగంగా చేపట్టే లైన్ల ఆధునికీకరణకు సంబంధించిన సామగ్రిని గుత్తేదారు సంస్థ కొనుక్కుని పనులు చేయాల్సి ఉంటుంది. విద్యుత్తు సంస్థ పర్యవేక్షణ బాధ్యతల కింద కొంత రుసుము తీసుకుని పనులు అప్పగించింది. పనులు వేగంగా జరుగాలనే ఉద్దేశంతో పనులు విభజించి ఉపగుత్తేదారులకు అసలు గుత్తేదారు బాధ్యతలను అప్పగించారు. విస్తరించిన రహదారి పక్కన ఎల్‌టీ, హెచ్‌టీ, 11కేవీ, వివిధ సామర్థ్యంగల నియంత్రికలు ఏర్పాటు చేశారు. అవసరమైన చోట ప్లస్-6 టవర్లు, 11 మీటర్ల ఎత్తైన స్తంభాలను వందల సంఖ్యలో అమర్చారు. ఈ క్రమంలోనే తీసేసిన ఉపకరణాలన్నింటిని ఎక్కడికక్కడ పనులు చేపట్టిన గుత్తేదారులే సేకరించారు.

# ఎంజీఎం ఆసుపత్రి పేరిట నకిలీ ఉత్తర్వులు

వరంగల్ : వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఉద్యోగాలు కల్పించే కల్పవల్లిగా మారిందా? అదే అనిపిస్తోంది. ఇప్పటికే చాలా మంది మధ్యవర్తులు ఎంజీఎంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని అమాయక నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసం చేస్తుండగా, తాజాగా రాష్ట్ర ప్రభుత్వం చిహ్నంతో ఎంజీఎం ఆసుపత్రి పేరిట కాంట్రాక్టు పద్ధతిపై హెడ్‌నర్సుగా నియామక నకిలీ ఉత్తర్వులు జారీ కావడం చర్చనీయాంశంగా మారింది. జనవరి 2లోగా విధుల్లో చేరాలని జారీ చేసిన ఉత్తర్వులను చూసిన ఎంజీఎం అధికారులు ఖంగుతిన్నారు. ఎక్కడైనా స్టాఫ్ నర్సుగా పనిచేశాకే హెడ్‌నర్సుగా పదోన్నతి వస్తుంది. కానీ నకిలీ ఉత్తర్వుల్లో హెడ్‌నర్సుగా ఉండడంతో.. అధికారులు విస్తుపోతున్నారు. నాలుగు రోజుల క్రితం ఇద్దరు వ్యక్తులు వచ్చి అధికారులను కలిశారు. తమను హెడ్‌నర్సుగా నియామకం చేశారని, విధుల్లో చేర్చుకోవాలన్నారు. అదే సమయంలో పొరుగుసేవల పద్ధతిలో ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ.. సూపరింటెండెంటు కార్యాలయం ఎదుట కార్మికులు ఆందోళన చేస్తుండటంతో అధికారులు వారిని కొంతసేపు వేచి ఉండమన్నారు. ఆందోళన తగ్గాక వారిచ్చిన ఉత్తర్వులను చూసి అధికారులు ఖంగుతిన్నారు. ఎంజీఎం పేరుతో హెడ్‌నర్సుగా నియామకం చేస్తున్నట్లు ఉండటంతో.. ఉత్తర్వులు తీసుకొచ్చిన వారికోసం ఆరాతీయగా వారు అక్కడ నుంచి వెళ్లిపోయినట్లు సిబ్బంది తెలిపారు. ఉద్యోగాల పేరుతో మోసగాళ్లు నిరుద్యోగులను మోసం చేస్తున్నారని తేలిపోయింది. ఉద్యోగాలకు ప్రభుత్వం నోటిఫికేషన్ ఇస్తుందని, మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# నవోదయకు వేళాయె..!

చొప్పదండి : ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్య, ఉత్తమ విలువలు, దేశభక్తి, క్రీడలు, నైపుణ్యం ఇలా అన్నింటికి పెట్టింది పేరు జవహర్ నవోదయ విద్యాలయం. గ్రామీణ విద్యార్థులకు వరంగా మారిన ఈ విద్యాలయంలో 2023-24 విద్యాసంవత్సరానికిగాను ప్రవేశానికి దేశవ్యాప్తంగా నోటిఫికేషన్ జారీ అయింది. ఆరోతరగతిలో ప్రవేశాలకుగాను ఉమ్మడి కరీంనగర్ జిల్లా చిన్నారుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. అర్హులు ఎవరు? ఎలా దరఖాస్తు చేసుకోవాలి. తదితర వివరాలతో కథనం.

అంతర్జాలంలో దరఖాస్తులు...గత ఆరేళ్లుగా ప్రవేశాలకు దరఖాస్తులను అంతర్జాలంలో స్వీకరిస్తున్నారు. పోటీ పరీక్షలను తలపించేలా నవోదయ విద్యాలయంలో ప్రవేశాలకు అత్యధికంగా దరఖాస్తులు చేసే వారి సంఖ్య ఏటా పెరుగుతూ వస్తున్నాయి. చొప్పదండి పాఠశాలలో ఆరోతరగతిలో 80 సీట్లకుగాను ఉమ్మడి జిల్లాలోని 14 బ్లాక్‌లలో గతేడాది 8 వేలకు పైగా దరఖాస్తులు రాగా ఈ ఏడాది 10 వేలకు పైగా వస్తాయని విద్యాలయ అధికారులు అంచనాలు వేస్తున్నారు. ఈనెల 31 చివరి తేదీగా ప్రకటించారు. ఏప్రిల్ 29న ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు అధికారులు ప్రకటించారు.

రిజర్వేషన్లు...విద్యాలయంలోని 80 సీట్లకుగాను 75 శాతం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 25 శాతం పట్టణ ప్రాంత చిన్నారులకు సీట్లు కేటాయిస్తారు. 15 శాతం ఎస్సీ, 7.5 శాతం ఎస్టీ, 3 శాతం దివ్యాంగులు, బాలికలకు 1/3 వంతు రిజర్వేషన్‌ను సీట్ల కేటాయింపులో అమలు చేస్తారు. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల మెరిట్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.

సీబీఎస్ఈ సిలబస్.. నాణ్యమైన విద్య

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానం 1986ను అనుసరించి కేంద్ర ప్రభుత్వం జిల్లాకు ఒకటి చొప్పున ఈ పాఠశాలలను ఏర్పాటు చేశారు. ఆరో తరగతిలో ప్రవేశం పొందితే సీబీఎస్ఈ సిలబస్‌లో ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా బోధిస్తారు. విద్యార్థుల్లో జాతీయ సమైక్యత భావాన్ని పెంపొందించేలా వలస(మైగ్రేషన్) విధానాన్ని ప్రవేశపెట్టింది. ఏటా తొమ్మిదో తరగతి చిన్నారులను ఇతర రాష్ట్రాలకు వలస పంపిస్తారు. ఇతర రాష్ట్రాల చిన్నారులను ఇక్కడికి తీసుకొస్తారు. ఆరో తరగతి నుంచే కంప్యూటర్ విద్య బోధిస్తారు. అధునాతన వసతులతో కూడిన సుమారు 50 వేలకు పైగా పుస్తకాలు కలిగిన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. డిజిటల్ తరగతి గదితోపాటు విద్యార్థులకు ప్రత్యేక ట్యాబ్‌లు ఇస్తారు. గర్ల్స్ ఎంపవర్‌మెంట్ కింద విజ్ఞానజ్యోతి పథకంలో భాగంగా తొమ్మిది నుంచి 12వ తరగతి అమ్మాయిలకు నీట్, ఐఐటీ-జేఈఈ కోచింగ్‌కు రూ.8 వేలు ఇస్తారు. 12వ తరగతికి చెందిన 40 మంది విద్యార్థినులకు నెలకు రూ.1000 చొప్పున ఏడాదిపాటు ఉపకార వేతనం అందజేస్తారు. పదోతరగతి విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించేందుకు సైన్స్‌కిట్ ఇస్తారు. అవంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఐఐటీ కోచింగ్ అంతర్జాల తరగతులు నిర్వహిస్తారు.

అర్హులు వీరే... 3,4,5 తరగతులు ప్రభుత్వం లేదా గుర్తింపు పొందిన పాఠశాలలో చదవాలి.

ఐదో తరగతి తప్పనిసరిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చదివి ఉండాలి. అభ్యర్థి తల్లిదండ్రులు స్థానికులై ఉండాలి.

అభ్యర్థులు 01.05.2011 నుంచి 30.04.2013 మధ్య జన్మించిన వారు.

www.navodaya.gov.in% అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేయాలి.

అభ్యర్థికి ఆధార్‌కార్డు తప్పనిసరిగా ఉండాలి. లేకుంటే తహసీల్దార్ కార్యాలయం నుంచి నివాస ధ్రువీకరణపత్రం ఉండాలి.

ప్రణాళికతో చదివితేనే విజయం

ప్రవేశ పరీక్షకు ప్రణాళికబద్ధంగా చదివితేనే విజయం సులువుగా వరిస్తుంది. పాఠ్యాంశాలను బట్టి పడితే ఉత్తీర్ణులవ్వలేం. నిరంతరం పాఠ్యప్రణాళికను సాధన చేస్తే ఎలాంటి ప్రశ్నలు వచ్చినా మనం సమాధానం రాయగలం. నేను అదేవిధంగా కష్టపడి చదవడంతో ఈ ఏడాది ఆరో తరగతిలో ప్రవేశం పొందాను.కె.అద్విత, ఆరో తరగతి

స్నేహపూర్వక వాతావరణం

నేను మొదటి నుంచి ప్రభుత్వ పాఠశాలలో చదివాను. మొదట ఈ సీటు నాకు వస్తుందా? అని అపనమ్మకం ఉండేది. ఆరు నెలలపాటు చక్కగా చదవడంతో సీటు పొందగలిగాను. ఈ పాఠశాలలో సీటు రావడం అదృష్టంగా భావిస్తున్నాను. తోటి విద్యార్థులందరితో స్నేహపూర్వక వాతావరణంలో చదువుకుంటున్నాం.అఖిలేష్, ఆరో తరగతి

ప్రతిభ ఆధారంగా ఎంపికలు

ఈ ఏడాది అత్యధికంగా దరఖాస్తులు వచ్చేలా విస్తృతంగా ప్రచార ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రతిభ ఆధారంగానే ఎంపికలు ఉంటాయి. రిజర్వేషన్లు, ఇతర నిబంధల ప్రకారం పూర్తిగా పారదర్శకంగా విద్యార్థుల ఎంపిక జరుగుతుంది. ప్రవేశాలు కల్పిస్తామని దళారులు చెప్పే మాటలు నమ్మకుండా ప్రతిభను నమ్ముకుని కష్టపడి చదివితే ఉత్తీర్ణత సాధించవచ్చు.మంగతాయారు, ప్రధానాచార్యులు

# కంటి వెలుగుకు ప్రణాళిక సిద్ధం

ములుగు : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 నుంచి నిర్వహించనున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి జిల్లా అధికార యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. వైద్య ఆరోగ్య శాఖ కీలక పాత్ర పోషించనుంది. కలెక్టర్ కృష్ణఆదిత్య ఆదేశాల మేరకు డీఎంహెచ్‌వో డాక్టర్ ఎ.అప్పయ్య కార్యాచరణ రూపొందించారు. పరీక్ష చేసిన వారి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు తాత్కాలిక పద్ధతిన ఆప్టమెట్రిస్టులు, 20 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను కొత్తగా నియమించారు. జిల్లా జనాభా ఆధారంగా శిబిరాలు, బృందాల సంఖ్యను నిర్ణయించారు. కంటి పరీక్షలకు సంబంధించి వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శిబిరాల్లో పాల్గొనే వైద్యులు, సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. అందరికీ పరీక్షలు నిర్వహించి అవసరమున్న వారికి అద్దాలు సరఫరా చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

జిల్లాలో 1,180 శిబిరాల ఏర్పాటు లక్ష్యం

జిల్లాలో మొత్తం 3.30 లక్షల జనాభా ఉన్నట్లు అంచనా. వీరిలో 2.08 లక్షల మంది ఓటర్లున్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయాలని ప్రభుతం నిర్ణయించింది. జిల్లాలోని 174 పంచాయతీలకు గాను 20 బృందాలను కేటాయించారు. మొత్తం 1180 శిబిరాలు ఏర్పాటు చేయాలని లక్ష్యం నిర్దేశించారు. మొదటి విడతతో పోలిస్తే సుమారు లక్ష మందికి అదనంగా కంటి పరీక్షలు చేస్తారనేది అంచనా. పరీక్షలు చేయించుకున్న వారిలో సుమారు 60 వేల మందికి రీడింగ్ గ్లాసులు అవసరం పడతాయని నిర్ణయించారు. మిగిలిన 40 వేల మందికి కళ్లద్దాలకు, శస్త్ర చికిత్సలకు సిఫారసు చేయనున్నారు. కంటి వ్యాదులు, ఇతర లోపాలకు మందులు అందించనున్నారు.

బృందంలో ఎవరెవరుంటారంటే..

కంటి వెలుగు బృందాలను పకడ్బందీగా నిర్ణయించారు. సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, శిబిరం వైద్యుడు, హెల్త్ ఎద్యుకేటర్, ఆప్టమెట్రిస్టు, ఫార్మాసిస్టు, ఏఎన్ఎం లేదా డాటా ఎంట్రీ ఆపరేటర్, ఆశా కార్యకర్త, ఎంపీహెచ్ఎస్ ఉంటారు. మరో మూడు బృందాలు అదనంగా ఏర్పాటు చేశారు. ఎక్కడైనా అత్యవసరం ఉంటే వీటిని సద్వినియోగం చేసుకోనున్నారు. వీరు ఆయా పీహెచ్‌సీల పరిధిలోని నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం గ్రామాలకు వెళ్లి కంటి పరీక్షలు చేయనున్నారు. పరీక్షలు చేయించుకున్న వారి వివరాలు, అద్దాల పంపిణీ వివరాలు వెంట వెంటనే డాటా ఎంట్రీ ఆపరేటర్ ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. వైద్యాధికారి సూచనల ప్రకారం పాఠశాలలు, కమ్యూనిటీ హాల్‌లు, పంచాయతీ భవనాలు, ఇతర ప్రభుత్వ భవనాల్లో శిబిరాలు నిర్వహించనున్నారు.




దిల్లీ: ప్రధాని నరేంద్రమోదీ విపక్ష పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రతిపక్ష ఎంపీలు తమ నిరసనలతో పార్లమెంట్ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్న నేపథ్యంలో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ దిశాదశ లేకుండా వారు ముందుకు వెళ్తున్నారని ఎద్దేవా చేశారు. మంగళవారం నిర్వహించిన భాజపా పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. 'ఇలా ఒక లక్ష్యం లేకుండా ముందుకెళ్లే విపక్షాలను నేను ఇంతవరకు చూడలేదు. అవి అధికారంలోకి రావాలనుకోవడం లేదు. ఎప్పటికీ విపక్షంలోనే ఉండాలని అవి నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. పేరులో ఇండియా ఉంటే సరిపోదు. వారు దేశ ప్రజలను తప్పుదోవపట్టించేందుకు ఆ పదాన్ని ఉపయోగించారు. ఈస్ట్ ఇండియా కంపెనీ, ఇండియన్ ముజాహిదీన్.. వంటి వాటి పేర్లలో కూడా ఇండియా ఉంది' అంటూ వాటిని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నాయి. ఈ వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్ కార్యకలాపాలు ఒక్కరోజు కూడా సజావుగా సాగలేదు. మణిపుర్‌లో నెలకొన్న ఉద్రిక్త వాతావరణం, ఇటీవల అక్కడ వెలుగులోకి వచ్చిన వీడియో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రధాని పార్లమెంట్(%ఖుతీశ్రీఖువిత్%)లో ప్రకటన చేయాలని ప్రతిపక్ష ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు. దాంతో ఉభయసభల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. అలసిపోయి, నిస్సహాయ స్థితిలో ఉన్న ఆ కూటమికి సింగిల్ పాయింట్ అజెండా.. మోదీని వ్యతిరేకించడమేనని పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. అలాగే 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాజపా విజయంపై ఆయన ధీమా వ్యక్తం చేశారు.




అమరావతి: సీఎం జగన్ అధికార వ్యామోహం రాష్ట్రానికి శాపంగా మారిందని తెదేపా అధినేత చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవస్థలను చంపేసి రివర్స్‌గేర్‌లో నడిపిస్తున్నారని మండిపడ్డారు. అమరావతిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షోభానికి కారణమైన జగన్‌కు పరిపాలించే అర్హత ఎక్కడిదని నిలదీశారు.

**93 శాతం రైతులు అప్పుల్లో..** "రాష్ట్రంలో గంజాయి పంట మినహా అన్నీ సంక్షోభంలో ఉన్నాయి. సమస్యలు చెబితే రైతులపై మంత్రి అనుచిత వ్యాఖ్యలు చేస్తారు. జగన్ పాలనలో అద్భుతంగా సాగయ్యే పంట గంజాయే. ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో రైతులు టమాటా వేయడం మానేశారు. ఇప్పుడు టమాటా ధరలు పెరగడానికి ఇదే కారణం. ముందు చూపుతో వ్యవహరిస్తే ఈ తిప్పలు ఉండేవి కావు. కరోనా సమయంలో రైతు ఒక్కడే బయటకొచ్చి దేశానికి అన్నం పెట్టాడు. రాష్ట్రంలో ప్రస్తుతం 93శాతం మంది రైతులు అప్పులపాలయ్యారు. రైతుపై సగటు అప్పు రూ.2.45లక్షలపైనే ఉంది. తప్పుడు లెక్కలు చూపించడంలో జగన్ సిద్ధహస్తుడు.

**దోపిడీ కేంద్రాలుగా ఆర్బీకేలు..** తెదేపా హయాంలో రాయలసీమలో హార్టికల్చర్.. కోస్తాలో ఆక్వాకల్చర్‌కు ప్రాధాన్యమిచ్చాం. ఇప్పుడు ఆ రెండూ సంక్షోభంలో ఉన్నాయి. ఏపీలో భూముల ధరలు, వ్యవసాయంపై తెలంగాణ సీఎం కేసీఆర్ కామెంట్లు చేస్తున్నారు. వరి రైతుకు గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకేలు దోపిడీ కేంద్రాలుగా మారాయి. రైతులపై వైకాపా ప్రభుత్వం అప్పుల భారం మోపింది. జగన్ మాత్రం విలాసవంతమైన జీవితం గడుపుతున్నారు.

**రైతుల భూమి దానం చేసిన జగన్ దానకర్ణుడా?** :రాష్ట్రంలో భూసార పరీక్షలు లేకపోవడంతో పంట దిగుబడి తగ్గింది. నీటి సెస్సు వెయ్యి లీటర్లకు రూ.12 నుంచి రూ.120 చేశారు. కృష్ణా-గోదావరి నదులున్న ఈ రాష్ట్రంలో నీటిపై విపరీతమైన సెస్సులా? రాజధాని రైతుల భూమి వేరొకరికి దానం చేసిన జగన్ దానకర్ణుడా? అంత దానం చేసే గుణమే ఉంటే తన భూమి ఇవ్వొచ్చుగా?ఆర్-5జోన్‌లో ఇళ్ల నిర్మాణానికి కోర్టు అనుమతి వచ్చిందా? ఏపీ రాజధాని ఏదంటే ఏం చెప్పాలో తెలియని పరిస్థితి. అమరావతి రైతులపై జగన్‌కు ఎందుకంత కక్ష?"అని చంద్రబాబు మండిపడ్డారు.

## ఆడుదాం ఆంధ్ర'కు ఏర్పాట్లు.. ఏకంగా 3 లక్షల మ్యాచ్‌ల నిర్వహణకు



అమరావతి: 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సుమారు మూడు లక్షల మ్యాచ్లు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి చెప్పారు. ఈ మ్యాచ్‌ల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 'ఆడుదాం ఆంధ్ర'పై సీఎస్ క్యాంపు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర స్థాయి ఎపెక్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. జవహర్‌రెడ్డి మాట్లాడుతూ అక్టోబర్ 2 నుంచి ప్రారంభమయ్యే 'ఆడుదాం ఆంధ్ర'లో క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో క్రీడల్లో సుమారు 3 లక్షల మ్యాచ్‌లను నిర్వ హించనున్నట్లు చెప్పారు. వీటికి అదనంగా 3కే మారథాన్, యోగా, టెన్నికాయిట్ ఈవెంట్లను కూడా నిర్వహిస్తామని వివరించారు. క్రికెట్,వాలీబాల్, కబడ్డి, కోకో క్రీడల్లో నియోజకవర్గ స్థాయిలో ప్రథమ,ద్వితీయ,తృతీయ విజేతలకు వరసగా 35 వేల రూ.లు,15వేలు,5వేల రూ.ల నగదు ప్రోత్సాహకాన్ని అందించడం జరుగుతుందని సిఎస్ తెలిపారు. అదే విధంగా జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ,తృతీయ పోటీ విజేతలకు వరసగా 60 వేల రూ.లు,30వేల రూ.లు,10 వేల రూ.లు అందించనున్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ, ద్వితీయ,తృతీయ విజేతలకు వరసగా 5 లక్షల రూ.3 లక్షలు,2 లక్షల రూ.లను ఇవ్వనున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రముఖ క్రీడాకారులు అంబటి రాయుడు, కరణం మల్లేశ్వరి, పీవీ సింధు, డి.హారిక, శ్రీకాంత్, వి.జ్యోతి సురేఖ వంటివారిని అంబాసిడర్లుగా ప్రకటించి భాగస్వాములను చేయాలన్నారు. అనంతరం 2023-28 క్రీడా విధానంపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువజన సర్వీసులు, క్రీడల శాఖ ముఖ్య కార్యదర్శి వాణీమోహన్, రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, శాప్ ఎండీ హర్షవర్ధన్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ అర్జునరావు, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ మురళి పాల్గొన్నారు.




## జల్‌జీవన్ నిధుల్ని పైసా కూడా వినియోగించుకోని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్: రాజ్యసభలో కేంద్ర మంత్రి షెకావత్

దిల్లీ: గ్రామీణంలో ఇంటింటికీ కుళాయి నీరు అందించేందుకు ఉద్దేశించిన జల్‌జీవన్ మిషన్ అమలులో ఆంధ్రప్రదేశ్ పనితీరు సరిగా లేదని కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తెలిపారు. సోమవారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో భాజపా సభ్యుడు జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. 2021 తర్వాత కేంద్రం ఈ పథకానికి కేటాయించిన నిధుల్లో ఇప్పటివరకు పైసా కూడా ఉపయోగించుకోని ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అత్యంత దుఃఖంతో ఈ సభ దృష్టికి తెస్తున్నానని పేర్కొన్నారు. 2021-22 సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర వాటానూ సమకూర్చలేదని వివరించారు. ఇది కచ్చితంగా ఆందోళనకర స్థితి అని పేర్కొన్నారు. వారితో నిరంతరం సంప్రదిస్తూ ఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర మంత్రి సమాధానం ప్రకారం.. ఇప్పటివరకు దేశంలో తెలంగాణ, దాద్రానగర్‌హవేలీ, దామన్‌దయ్యూ, అండమాన్ నికోబార్ దీవులు, గోవా, గుజరాత్, హరియాణ రాష్ట్రాలు తమ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో వంద శాతం ఇళ్లకు కుళాయిని అందుబాటులోకి తెచ్చాయి. పుదుచ్చేరి, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లు 99%కిపైగా ఇళ్లకు నీరందిస్తున్నాయి. బిహార్ 96.38% ఇళ్లకు కుళాయి నీరు ఇస్తోంది. మిజోరం (89.71%), సిక్కిం (86.16%), అరుణాచల్‌ప్రదేశ్ (84.50%), ఉత్తరాఖండ్ (78.41%), లద్ధాఖ్ (78.01%), మహారాష్ట్ర (77.44%), మణిపుర్ (76.63%), నాగాలాండ్ (73.07%) తర్వాతి స్థానాల్లో ఏపీ (70.05%) ఉంది.

## ఆ కేసులు మాఫీ చేసేందుకు సీఎం జగన్ అంగీకారం: మంత్రి సురేష్



విజయవాడ: స్వరాజ్య మైదానంలో డా. బిఆర్.అంబేద్కర్ విగ్రహం నిర్మాణ పనులను మంత్రి ఆదిమూలపు సురేష్ మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అంబేద్కర్ విగ్రహం పనులు 90 శాతం పూర్తయ్యాయని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా అతిపెద్ద ఎత్తైన విగ్రహం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అతి త్వరలోనే అంబేద్కర్ విగ్రహాన్ని పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామన్నారు. అంబేద్కర్ విగ్రహంతో పాటు ఏర్పాటయ్యే స్మృతి వనంలో అనేక వసతులు కల్పిస్తున్నామని, 100 సీట్లతో ఏసీ థియేటర్, మ్యూజియం, లైబ్రరీ, నీటి కొలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. దళితులకు సీఎం జగన్ పాలనపై ఎంతో నమ్మకం ఉందన్నారు. చంద్రబాబు మాల, మాదిగల మధ్య విభేదాలు సృష్టిస్తున్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన సమయంలో కేసులు పెట్టించాడు. ఎస్సీలపై కేసులు పెట్టించిన చంద్రబాబును ఎలా నమ్మాలి అంటూ మంత్రి సురేష్ దుయ్యబట్టారు. "వర్గీకరణ కోసం పోరాటం చేసిన సమయంలో పెట్టిన కేసులను ఎత్తేయాలని సీఎంను కోరాం. మందకృష్ణ మాదిగతో పాటు మాదిగలందరి పైనా పెట్టిన కేసులు ఎత్తేయాలని వినతిపత్రం ఇచ్చాం. గరగపర్రు, లక్ష్మీపురం వంటి ఘటనల్లో ఎస్సీల పై పెట్టిన కేసులను ఎత్తేయాలని కోరాం. కేసులు మాఫీ చేసేందుకు సీఎం అంగీకరించారు. మాదిగలంతా సీఎం జగన్‌కు రుణపడి ఉంటారు" అని మంత్రి ఆదిమూలపు పేర్కొన్నారు.

## రూ.2.70 లక్షల వెనుక దాగిన కనికట్టు ఇదీ



అమరావతి: అమరావతిలోని ఆర్-5 జోన్‌లో రాజధానేతరులకు ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన బహిరంగ సభలో సీఎం జగన్... ఒక్కో ఇంటి కోసం రూ.2.70 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దాని వెనుక పెద్ద కనికట్టే ఉంది. ఇప్పటికే ప్రభుత్వం ఇస్తున్న ఉచిత ఇసుకకు లెక్క కట్టారు. మార్కెట్ ధర కంటే తక్కువకు సామగ్రి ఇస్తున్నామని చెప్పి... బయట కొంటే ఎంత ఎక్కువ అవుతుందో ఆ మొత్తాన్ని జతచేశారు. చివరికి లబ్ధిదారులు పావలా వడ్డీ కింద తీసుకున్న రుణాన్నీ కలిపేశారు.

**రూ.2.70 లక్షలకు వాస్తవ లెక్క : కేంద్రం వాటా: రూ.1.50 లక్షలు. రాష్ట్రం వాటా: రూ.30 వేలు., లబ్ధిదారుల రుణం: రూ.35 వేలు, ఉచిత ఇసుకకు: రూ.15 వేలు, మార్కెట్ ధర కంటే తక్కువకు ఇస్తున్నామని చెప్పి అదనంగా కలుపుతున్న మొత్తం: రూ.40 వేలు, కేంద్రం తన వాటాను కోర్టు కేసులు పరిష్కారమయ్యాక ఇస్తానని చెప్పింది.**

## అలా చెప్పడం ఈతరానికి అతి పెద్ద పొలిటికల్ జోక్ జగన్ గారు...



విశాఖపట్నం: ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వైఖరిపై మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ట్విట్టర్ వేదికగా విమర్శలు గుప్పించారు. పేదల పక్షాన ఉన్నానన్న జగన్ వ్యాఖ్యలు ఈతరానికి అతిపెద్ద పొలిటికల్ జోక్ అంటూ సెటైర్ విసిరారు.

రైతుల ప్రాథమిక హక్కులను కాలరాశారని, రాజధాని నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ప్రతీ సమావేశంలో తాను అమాయకుడినంటూ పేదరికపు హాస్యాన్ని బాగా రక్తికట్టిస్తున్నారు అంటూ గంటా వ్యాఖ్యలు చేశారు.

**గంటా ట్వీట్ ఇదే...** "అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల విషయంలో కోర్టు తుది ఉత్తర్వులు వెల్లడించకుండానే మీరు ఒక బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రి పదవిలో ఉండి ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడమనేది నిరుపేదల జీవితాలతో ఆడుకోవడమే జగన్మోహన్ రెడ్డి గారు. ఒక వేళ రేపు తుది తీర్పు వ్యతిరేకంగా వస్తే ఆ సెంటు భూమిలో ఇంటి నిర్మాణానికి ఖర్చు చేసిన ప్రజాధనానికి ఎవరు బాధ్యత వహిస్తారు. మీ మూర?త్వపు చర్యల వలన ఇల్లు కట్టుకున్న అమాయకమైన పేదలు నిలువునా బలైపోతారు. గత నాలుగున్నరేళ్లుగా నిద్దురపోయి తుది తీర్పు వెలువడక ముందే ఇప్పుడు ఆగమేఘాల మీద పట్టాలు పంపిణీ, శంకుస్థాపనలు చెయ్యాల్సిన అవసరం ఏమొచ్చింది జగన్ గారు. రైతుల ప్రాథమిక హక్కులను కాలరాస్తూ రాజధాని నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేసి. పేదల సంక్షేమం ముసుగులో అమరావతి మాస్టర్ ప్లాన్‌ను ధ్వంసం చేస్తున్నారు. ఇప్పుడు రాజధానిలో పేదలకు ఇళ్ల నిర్మాణం పేరుతో అమరావతిని నాశనం చేసేందుకే ఇలాంటి ఎత్తులు వేస్తూ నాటకాలు ఆడుతున్నారు" అంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. "ఒక పక్క... మీ స్వార్ధపూరిత రాజకీయ జిత్తులకు అమాయకమైన నిరుపేదలను బలిచేస్తూ. మరోపక్క.... నేను పేదల పక్షాన పోరాడుతున్నాను, రాష్ట్రంలో పేదలకు పెట్టుబడిదారులకు మధ్య వర్గపోరు నడుస్తోందంటూ.. దేశంలో అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా వెలుగొందుతున్న మీరు చెప్పడం ఈతరానికి అతి పెద్ద పొలిటికల్ జోక్ జగన్ గారు.....!. ప్రతి మీటింగ్‌లో ప్రతి సారి నేను ఒక నిరుపేదని, నాకు అంగబలం లేదు, నాకు ఆర్థిక బలం లేదు, నాకు మీడియా బలం లేదు, నాకు మోసం చేయడం తెలియదు, నాకు నక్కజిత్తులు తెలియవు, నేను ఒక అమాయకుడుననే పేదరికపు హాస్యాన్ని బాగా రక్తికట్టిస్తున్నారు. ప్రజలేమి అమాయకులు కాదు జగన్ గారు. తెలిసో, తెలియకో... 2019లో "ఒక్క అవకాశం" మాయలో పడి కోలుకోలేని అతి పెద్ద తప్పు చేశారనేది తెలుసుకున్నారు.

విముక్తి కోసం అదే ప్రజలు ఎప్పుడు ఎప్పుడా అని 2024 కోసం ఎదురు చూస్తున్నారు" అంటూ సీఎం జగన్‌ను ఉద్దేశించి గంటా శ్రీనివాసరావు ట్వీట్ చేశారు.

## పిచ్చికుక్క జోగి రమేష్ అంటూ చెప్పులతో కొట్టిన జనసేన వీర మహిళలు




విజయవాడ: జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై మంత్రి జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జనసేన నేతలు ఆందోళనకు దిగారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో పిచ్చి కుక్క జోగి రమేష్ అంటూ జనసేన వీర మహిళలు చెప్పులతో కొట్టారు. జోగి రమేష్ దిష్టి బొమ్మ దగ్ధానికి యత్నించగా... పోలీసులు అడ్డుకున్నారు. వెంటనే దిష్టి బొమ్మను పోలీసులు లాక్కెళ్లిపోయారు. అమ్మిశెట్టి వాసును పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ.. జోగి రమేష్‌ను పిచ్చి కుక్కను కొట్టినట్లు కొట్టాలన్నారు. "నువ్వు తార్పితేనే ఎమ్మెల్యే సీటు, మంత్రి పదవి నీకు వచ్చింది. జోగి రమేష్ ఒక బ్రోకర్ గాడు, జోకర్ గాడు. మంత్రి పదవి వచ్చింది బ్రోకర్ పనులు చేసినందుకే. తప్పు అని చెప్పాల్సిన సీఎం కూడా సమర్థించడం సిగ్గు చేటు. మీ నాయకుడిలా బాబాయిని చంపి అధికారంలోకి మేము రాలేదురా. మా పవన్ కళ్యాణ్ కష్టార్జితాన్ని పేదలకు పంచుతున్నారు. మీ జగన్ ప్రజల సొమ్మును దోచుకుంటున్నాడు. ప్రభుత్వ సొమ్ములు పంచే సభల్లో మా బూతులు ఏంటి. దమ్ముంటే మంత్రి పదవి పక్కన పెట్టి రారా. విజయవాడ నడి రోడ్ల పై బట్టలూడదీసి నిన్ను కొడతాం. అధికార మదంతో అడ్డగోలుగా వాగుతావా. సీటు రాదనే భయంతోనే కారుకూతలు కూస్తున్నాడు. ఎనిమిది నెలల్లో నువ్వు ఇంటికి పోవడం ఖాయం" అంటూ వాసు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఎన్టీఆర్ జిల్లాలో ప్రమాదకర స్థాయిలో వాగుల ప్రవాహం



ఎన్టీఆర్ జిల్లా: భారీగా కురుస్తున్న వర్షాలతో జిల్లాలోని తిరువూరు నియోజకవర్గంలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువ నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో కట్లేరు, ఎదుళ్ల, పడమటి, గుర్రపు, విప్ల, కొండ వాగులు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. గంపలగూడెం మండలం వినగడప వద్ద వంతెనపై నుంచి కట్లేరు వాగు ప్రవహిస్తుండటంతో ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే తిరువూరు - అక్కపాలెం రహదారిలో వంతెనపై నుంచి మూడు అడుగుల మేర ఎదుళ్ల వాగు వరద నీరు ప్రవహిస్తోంది. దీంతో ఈ మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అటు తిరువూరు - కోకిలంపాడు రహదారిపై అలుగు వాగు ప్రవహిస్తోంది. తిరువూరు నియోజకవర్గ వ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఏ.కొండూరు 17.54 సెంటీమీటర్లు, విస్సన్నపేట %శ్రీ%8.42 సెంటీమీటర్లు, తిరువూరు 7.6 సెంటీమీటర్లు, గంపలగూడెం 4.64 సెంటీమీటర్లుగా వర్ష పాతం నమోదు అయ్యింది.

గరుడ వార్త



# సన్నీలియోన్ పనులతోనే తల్లికి మద్యం అలవాటు!

సన్నీలియోన్ పనులతోనే తల్లికి మద్యం అలవాటు! శృంగార తారగా కెరీర్ ప్రారంభించిన సన్నీలియోన్ గతం గురించి తెలిసిందే. కుటుంబ పోషణ భారం కావడంతో సన్నీలియోన్ నీలి చిత్రాలపై అడుగులు వేసింది. అటుపై జీవితాన్ని కొత్తగా మలుచుకోవడం సినిమాల్లోకి వచ్చింది. ప్రస్తుతం పోర్న్ స్టార్ అనే ముద్రని చెరిపేసుకుని సినిమా నటిగా కొనసాగుతోంది. డేనియల్ వెబర్ ని వివాహం చేసుకుని కుటుంబ జీవితాన్ని ఆస్వాదిస్తోంది. ఇదంతా ఇప్పుడు.. ఒకప్పుడు సన్నీ పరిస్థితులే వేరు. ఆ కుటుంబం జీవన విధానం వేరు. సన్నీలియోన్ బయోగ్రఫీ సినిమాగా చేస్తే పెద్ద సంచలనమే అవుతుంది. ఆమె కథలో కావాల్సినంత ఎమోషన్ ఉంది. తాజాగా సన్నీలియోన్ తన తల్లి గురించి షాకింగ్ విషయాలు రివీల్ చేసింది. ఇంతకాలం తన ఆర్థిక కష్టాలే చెప్పుకొచ్చిన సన్నీ తొలిసారి తల్లి గతాన్ని చెప్పుకుని వాపోయింది. అమ్మకు రోజూ మద్యం



తాగే అలవాటు ఉంది. కానీ నేను పోర్న్ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టడమే నా తల్లి మద్యానికి బానిసైందని కొంత వరకూ నేను భావిస్తాను. నేను ఇలాంటి సినిమాలు చేయడం అమ్మకు ఇష్టం లేక మందు తాగుంది అనుకునే దాన్ని. ఈ కారణాలతో తరచూ ఇంట్లో గొడవలు జరిగేవి. కానీ కాలక్రమంలో నా కంటే కూడా అమ్మకి మందే ఎక్కువ ఇష్టం అనుకునే దాన్ని. కానీ ఆమె ఇలా అవ్వడానికి నేను గానీ.. నా సోదరుడు గానీ..తండ్రి కాని బాధ్యులు కాము. పరిస్థితులు ఆమెను అలా లొంగదీసి ఉండొచ్చు. ఇదొక మానసిక సమస్యగా తెలిసింది. చెడు అలవాట్లకు బానిసైతే తొందరగా ఎందుకు బయట పడలేరో ఆ తర్వాత అర్ధమైంది. కుటుంబ పోషణ భారమవ్వడంతో నా వృత్తిలో నేను అలాగే పనిచేయాల్సి వచ్చేది. షూటింగ్ లంటూ రకరకాల ప్రదేశాలకు వెళ్లాల్సి వచ్చేది. ఎన్నో వింత అనుభవాలు ఎదురయ్యేవి అని తెలిపింది. సన్నీలియోన్ దంపతులు ఇండియాలో స్థిర పడిన సంగతి తెలిసిందే. కొంత మంది పిల్లల్ని దత్తత కూడా తీసుకున్నారు.

## అప్పుడు రాణీ వయసు 17 కాదు..మరెంతో తెలుసా?

25 లో చేయాల్సిన పనులు 16..17 ఏళ్ల వయసులో చేస్తే అలాగే ఉంటుంది. అప్పుడు మమ్మీ అయి ఆ తర్వాత మమ్మీ కాదంటే? ఎలా! ఇలాగే రకరకాల సందేహాలు వచ్చేస్తాయి. ఇంకా నయం అప్పుడు సోషల్ మీడియా లేదు కాబట్టి సరిపోయింది. లేదంటే నీ పరిస్థితి ఏంటి అమ్మడు. 17 ఏళ్లు అయినా 34 చేసి నలుగురు పిల్లల తల్లివి కూడా అయిపోయేదానివి. అవును ఇదంతా ఎవర్నీ ఉద్దేశించి అనుకుంటున్నారా? ఆమె ఎవరో కాదు..బాలీవుడ్ అందం రాణీముఖర్జీ. బెంగాలీ సినిమాతో బాలీవుడ కి ఎంట్రీ ఇచ్చిన రాణీముఖర్జీ కెరీర్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎన్నో హిందీ సినిమాల్లో నటించి నటిగా తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరుచుకుంది. అటుపై ఆదిత్య చోప్రాని వివాహం చేసుకుని జీవితంలో స్థిరపడింది. అలాగని రిలాక్స్ అవ్వలేదు. వృత్తి పరంగా కొనసాగుతూనే ఉంది. తాజాగా అమ్మడు కెరీర్ తొలి దశని తలుచుకుని ఆనాటి మురిసిపోయింది. కరణ్ జోహార్ తెరకెక్కించిన 'కుచ్ కుచ్



హెూతా హై' సినిమాలో రాణీ ముఖర్జీ ఓ పాత్రలో కనిపించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ పాత్ర గురించి రాణీ ఇలా వ్యాఖ్యానించింది. 'నా కెరీర్ లో అత్యంత సవాల్ తో కూడుకున్న పాత్ర ఏదైనా ఉంది అంటే కుచ్ కుచ్ హెతా హైలో అమ్మగా నటించడం. లక్కీగా నా పాత్ర నిడివి ఎక్కువగా లేకపోవడంతో బ్రతికిపోయాను' అంది. దీనిపై నెటి జనులు రాణీ ముఖర్జీని ఆడుకోవడం మొదలు పెట్టారు. అప్పుడు రాణి వయసు 17 కాదు..20 అని ఒకరు..కాదు కాదు అంతకు మించి అని మరికొంత మంది కామెంట్లు పెట్టారు. ఆమె కనిపించింది ఒకట్రెండు సన్నివేశాల్లోనే. అదీ పాపగా ఏదో బొమ్మని పట్టుకుని ఉంటుంది అని మరోకరు కామెంట్లు పెట్టారు. మరి నిజంగా వయసు తక్కువైనప్పుడు 25 ఏళ్లలో చేయాల్సిన పనులు 17 ఏళ్లకే చేయడం దేనికి? అంత నామోషీగా ఉంటే ఆ పాత్ర పోషించడం మానేయాలి. అంతేకానీ అమ్మ పాత్రని అవమానించేలా మాట్లాడవద్దు అంటూ మరికొంత మంది మండిపడ్డారు.




# బాలయ్య మెంటలెక్కించేలా ఉన్నాడే!



పవర్ ఫుల్ పాత్రల్లో బాలయ్య యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్ టైన్ మెంట్ ఎలా ఉంటుందో? చెప్పాల్సిన పనిలేదు. రాయలసీమ ఫ్యాక్షన్ స్టోరీల నుంచి బోయపాటి రాయల్టీ పాత్రల వరకూ బాలయ్య యాక్షన్ ఎప్పుడూ పీక్స్ లోనే ఉంటుందని ఎన్నో సినిమాలు నిరూపించాయి. కద్దరేసి కత్తి పట్టినా.. తుపాకీ పట్టినా అక్కడ విధ్వంసమే.

వన్ మ్యాన్ ఆర్మీలా బాలయ్య శత్రువులపై విరుచుకుపడే తీరు ప్యాన్స్ కి పూనకాలు తెప్పిస్తుంది. అయితే బాలయ్య ఇంతవరకూ భారీ గన్ లు చేత పట్టి టపీ టపీ మని కాల్చిన సన్నివేశాలు మాత్రం చాలా తక్కువగానే ఉంటాయి. ఆయన హీరోయిజం అంతా ఫేస్ టూ పేస్..హ్యాండ్ టూ హ్యాండ్ ఉంటుంది. కానీ ఈసారి భగవంత్ కేసరిలో బాలయ్యని కొత్తగా ఆవిష్కరించే బాధ్యత అనీల్ రావిపూడి తీసుకున్నాడు. ఈ నేపథ్యంలో నటసింహాన్ని ఇంతవరకూ చూపించని కొత్త యాంగిల్ లో చూపిస్తున్నట్లు తెలుస్తోంది. నిన్న రిలీజ్ అయిన బాలయ్య పోస్టర్ చూస్తే సంగతేంటి? అన్నది అర్ధమవుతుంది. సినిమాలో యాక్షన్ ఏ రేంజ్ లో ప్లాన్ చేసాడో తెలుస్తోంది. రెండు చేతుల్లో రెండు భారీ గన్నులు పట్టుకుని శత్రువులపై విరుచుకుపడే విధానం ఆసక్తికరం. ఈ సన్నివేశాలు థియేటర్లో అభిమానుల్లో పూనకాలు తెప్పించడం ఖాయమే. మామూలుగానే బాలయ్య అభిమానుల్ని ఆపడం అసాధ్యమైన పని. అలాంటి అభిమానులు బాలయ్య తుపాకీ గుళ్ల వర్షం కురిపిస్తే ఎలా ఉంటుందో? ఓ సారి ఊహించండి. బాలయ్యకి ఇంతవరకూ ఏ డైరెక్టర్ కూడా ఇంత పెద్ద గన్ లు చేతికి ఇవ్వలేదు. అనీల్ రావిపూడి ఆ పాయింట్ ని సరిగ్గా గమనించి బాలయ్య మాస్ ఇమేజ్ ని ఎన్ క్యాష్ చేస్తున్నాడు.

అనీల్ మార్క్ ఎంటర్ టైనింగ్ లో కథ చెబుతూనే బాలయ్య మార్క్ యాక్షన్ ని సినిమాలో హైలైట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో బాలయ్యకి జోడీగా కాజల్ అగర్వాల్ నటిస్తోంది. ఆమెతో కూడా అనీల్ గన్ పట్టించాడో? లేక బాలయ్యపై వలపు బాణం వేసే బాధ్యతలు అప్పగించాడా? అన్నది చూడాలి.

# మాస్ రాజాకి జోడీగా బుట్టబొమ్మని సెట్ చేస్తున్నారా?





మాస్ మహారాజా రవితేజ సినిమాల్లో హీరోయిన్లు మాత్రం అతని ఇమేజ్కి ఏమాత్రం తగ్గకుండా ఉంటారు. ఆయన ఏ సినిమా చేసినా ట్రెండింగ్ లో ఉన్న భామలు తప్పనసరిగా ఉండాలి. కొత్త వాళ్లతో రిస్క్ తీసుకోవడం కన్నా..సక్సెస్ అయిన బ్యూటీలైతే మార్కెట్ పరంగానూ పనికొస్తారన్నది ఓ ప్లాన్.

అందుకే రవితేజ సినిమాల్లో వీలైనంత వరకూ ఫేమస్ అయిన బ్యూటీలే ఉంటారు. తాజాగా ఇటీవలే గోపీచంద్ మలినేని దర్శకత్వంలో రాజా మరో సినిమాకి కమిట్ అయి సంగతి తెలిసిందే. వరుసగా షూటింగ్ లతో బిజీగా ఉన్న కొత్త ప్రాజెక్ట్ ల విషయంలోనూ రాజా ఏమాత్రం తగ్గలేదు.

ఓ సినిమా సెట్ లో ఉండగా మరో ప్రాజెక్ట్ ని పట్టాలెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గోపీచంద్ మలినేని తో ప్రాజెక్ట్ ప్రకటించి సర్ ప్రైజ్ చేసారు. తాజాగా ఈప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. దీనిలో భాగంగా అప్పుడే హీరోయిన్ ఎంపికపై కసరత్తులు మొదలు పెట్టారు. రాజా సరసన బుట్టబొమ్మ పూజాహెగ్డేని సెట్ చేసే దిశగా చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ పక్కా మాస్ కథలో పూజా అయితే పర్ఫెక్ట్ గా సెట్ అవుతుందని టీమ్ భావిస్తుందిట. దీనిలో భాగంగా ఇటీవలే ముంబైలో పూజని సంప్రదించినట్లు తెలిసింది. అన్ని కుదిరితే గనుక మాస్ రాజాతో బుట్టబొమ్మ రొమాన్స్ ఆస్వాదించొచ్చు. అయితే పూజాహెగ్డేని లాక్ చేయడం అన్నది అంత ఈజీ కాదు. డేట్లు సర్దుబాటు చేయలేని కారణంగా మహేష్ సినిమా 'గుంటూరు కారం'లాంటి సినిమానే వదులుకుంది. అలాగే సినిమాలో ఆమె పాత్ర కూడా నచ్చాలి. పాటలు..రొమాన్స్ అంటే ఆమెతో కుదరదు. నటనకు ఆస్కారం ఉండాలి. సాధారణంగా రవితేజ సినిమాల్లో హీరోయిన్లకు అంత స్కోప్ ఉండదు. అందులోనూ గోపీచంద్ లాంటి మేకర్ హీరోయిన్ల పాత్రల్ని చాలా పరిమితంగానే రాస్తారు. అయితే తాజా ప్రాజెక్ట్ లో అలాంటి లోటు పాటులను సరిదిద్దుకుని పూజని మెప్పించగల్గితే ఆమె లాక్ అయ్యే ఛాన్సెస్ ఉన్నాయి. అలాగే పూజాహెగ్డే కొన్ని నెలలుగా తెలుగు సినిమాలకన్నా హిందీ సినిమాలపై ఎక్కువగా ఆసక్తి చూపిస్తోన్న సంగతి తెలిసిందే.

# రోటిపచ్చడి..పప్పు..రసం తో ఫుల్లుగా లాగించేస్తా! కీర్తి సురేష్

పుర్రికో బుద్ధి..జిహ్వకో రుచి అన్నారు. కొంత మందికి నాన్ వెజ్ చూస్తే నోరూరిపోతుందో..మరికొంత మందికి వెజ్ వంటకాలు చూస్తే లాలాజలం ఊరిపోతుంది. మరి కీర్తి సురేష్ కి జిహ్వకి ఏ రుచులంటే? ఇష్టం అంటే! అమ్మడు మంచి వెజ్ ప్రియురాలని తెలుస్తోంది. రోటిపచ్చడి..పప్పు రసం మెనులో ఉంటే ఆ పూట పుల్లుగా లాగించేంచేస్తుందిట. అవును ఈ విషయం అమ్మడు స్వయంగా తెలిపింది. వంటకాలు అన్నింటిలోకి ఆ మూడు అంటే ఇష్టమట. అలా ఉల్లిదోశ..చపాతీని రోల్ లా చేసి కత్తిరించి నూడిల్స్



లా తింటుందిట. నాన్ వెజ్ వంటకాలు కాస్త దూరంగానే ఉంటుందిట. కూరగాయలకు ఇచ్చినంత ప్రాధాన్యత వాటికివ్వదట. అలాగే కప్పు కాపీ తాగుతుందిట. ఇక ఒత్తిడికి గురైనప్పుడు డ్రైవింగ్ చేస్తుందిట. చిన్న నాటి స్నేహితురాలు ఆర్తితో కాసేపు మాట్లాడినా రిలాక్స్ అయిపోతుందిట. ఇక ఇంట్లో పూజ చేసే సమయం ఉంటే పూజలు భక్తి శ్రద్దలతో చేస్తుందిట. కానీ ఇంట్లో నిత్యం దీపం మాత్రం వెలుగుతుందిట. ఓం నమో నారాయణనాయ అనే మంత్రం మంద్రంగా వినిపిస్తుందిట. ఆ మంత్రం విన్నప్పుడల్లా చాలా పాజిటివ్ గా ఫీలవుతుందిట. ఇక జీవితంలో మర్చిపోలేని సంఘటన ఏదైనా ఉంది? అంటే అది ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత ఎదురైంది అంటోంది. తొలి రోజుల్లో ఐరెన్ లెగ్ అని పిలిచేవారుట. ఈ అమ్మాయిని సినిమాల్లో పెట్టుకుంటే సినిమా పోతుందనే ముద్ర వేసారుట. వాటిని పట్టించుకోకుండా ముందుకు వెళ్లాను కాబట్టే ఈ రోజు నిలబ్డాను అని తెలిపింది. అందుకే ఆ చీకటి రోజుల్ని ఎప్పటికీ మర్చిపోలేని అని చెప్పుకొచ్చింది. అలాగే నటి కాకపోయి ఉంటే ఫ్యాషన్ డిజైనర్ అయి ఉండేదట. నటి కాక ముందే చెన్నైలో ప్యాషన్ డిజైనింగ్ కోర్స్ చేసిందట. రెండవ ఆప్షన్ గా రంగాన్ని ఎంచుకునే దాన్ని అంటోంది.

## బార్బీ బొమ్మకి చెల్లెలివా.. శ్రీముఖి క్యూట్ ఫోజులు..!

బుల్లితెర హాట్ బ్యూటీల్లో శ్రీముఖి ఒకరు. మంచి అవకాశాలు రాక యాంకర్ గా ఫిక్స్ అయిపోయింది కానీ, హీరోయిన్ కి ఏ మాత్రం తీసిపోదు మన బుల్లితెర రాములమ్మ. మోడ్రన్ లుక్ నుంచి ట్రెండీ లుక్ వరకు ఏ దుస్తుల్లోనైనా మెస్మరైజ్ చేయగల సత్తా శ్రీముఖికి సొంతం. అవతల పక్క ఎంత పెద్ద సెలబ్రెటీలు ఉన్నా, ఏ మాత్రం తడపడకుండా, ధీటుగా నిలపడి సమాధానం చెప్పగలదు. ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. టీవీ షో లో కనిపించే దుస్తులతో ఫోటో షూట్ లు చేసి షేర్ చేస్తూ ఉంటుంది. అంతేకాదు, తన ఫ్రెండ్స్, ఫ్యామిలీతో ట్రిప్స్ కి వెళ్లినప్పుడు కూడా తన అందాన్ని కెమేరాల్లో బంధించి, ఆ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇక శ్రీముఖి పొట్టి



దుస్తులు ధరించానికి, క్లీవేజ్ షో చేయడానికి కూడా ఏ మాత్రం వెనకాడదు. ప్రోగ్రామ్ కి తగినట్లు దుస్తులు ధరిస్తూ ఉంటుంది. ప్రస్తుతం స్టార్ మాలో రెండు ముఖ్యమైన ప్రోగ్రామ్స్ కి యాంకర్ గా చేస్తోంది. కాగా, తాజాగా ఈ హాట్ బ్యూటీ కొన్ని ఫోటోలను షేర్ చేసింది. అందులో పొట్టి గౌను వేసుకొని క్యూట్ ఫోజులు ఇచ్చింది. అచ్చం బార్బీ బొమ్మలా కనిపించడం విశేషం. లావెండర్ కలర్ ఫ్రాక్ పై గోల్డ్ కలర్ ప్రింట్ చాలా అందంగా ఉంది. డ్రెస్ కి తగినట్లు మేకప్ వేసుకుంది. బుట్ట చేతుల గౌనులో శ్రీముఖి ని చూసి ఫ్యాన్స్ సూపర్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు. కాగా.శ్రీముఖి యాంకరింగ్ కెరీర్ ని ఎంచుకొని చాలా కాలం అవుతోంది. ఆమెను మొదటి సారి చూసినప్పుడే అందరూ ఆమె అందానికి ఫిదా అయిపోయారు. ఇప్పటి వరకు చాలా టీవీ షోలో వ్యాఖ్యతగా వ్యవహరించింది. తన కెరీర్ ని మొదలుపెట్టినప్పటి నుంచి ఆమె మళ్లీ వెనక్కి తిరిగి చూసుకుంది లేదు. మధ్యలో కొన్ని సినిమాల్లోనూ నటించింది కానీ, పెద్దగా వర్కౌట్ కాలేదు. కాగా, తాజాగా మెగాస్టార్ చిరంజీవితో కలిసి భోళా శంకర్ మూవీలో నటించినట్లు సమాచారం. ఈ మూవీ విడుదలైతేనే ఈ విషయంపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.



# తెలంగాణకు రెడ్ అలర్ట్

**వాయువ్య బంగాళాఖాతంలోని ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఏర్పడిన అల్ప పీడనం ఇవాళ ఉదయం తీవ్ర అల్ప పీడనంగా మారిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాగల 24గంటల్లో తీవ్ర అల్ప పీడనం వాయుగుండంగా మారే అవకాశం ఉందని తెలిపింది. అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో మూడు రోజులు పాటు రెడ్ అలర్ట్ జారీ చేస్తున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు.**



# కొత్తగూడెం ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదు

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు సంచలన నిర్ణయం తీసుకుంది. కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నిక చెల్లదంటూ తీర్పు ఇచ్చింది. 2018 ఎన్నికల అఫిడవిట్‌లో ఆయన తప్పుడు సమాచారం ఇచ్చారంటూ అప్పటి ప్రత్యర్థి జలగం వెంకట్రావు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం.. నేడు తీర్పు వెలువరించింది. ప్రస్తుత ఎమ్మెల్యేగా జలగం వెంకట్రావును ప్రకటించింది. 2018లో జరిగిన ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున వనమా వెంకటేశ్వరరావు, తెరాస (ప్రస్తుతం భారాస) తరపున జలగం వెంకట్రావు ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీచేశారు. ఆ ఎన్నికల్లో వనమా విజయం సాధించారు. ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ 2019లో జలగం వెంకట్రావు హైకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారంటూ పిటిషన్ దాఖలు చేశారు. వనమాను అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. సుదీర్ఘ విచారణ అనంతరం జలగం వెంకట్రావు వాదనలతో ఏకీభవించిన ఉన్నత న్యాయస్థానం.. వనమా ఎన్నిక చెల్లదంటూ నేడు తీర్పు వెలువరించింది.

ఉద్దేశపూర్వకంగా తప్పుడు సమాచారం ఇచ్చారంటూ ఆయనకు రూ.5లక్షల జరిమానాను విధించింది. ఎన్నికల అనంతరం వనమా వెంకటేశ్వరరావు కాంగ్రెస్‌ను వీడి భారాసలో చేరారు. ప్రస్తుతం జలగం వెంకట్రావు కూడా అదే పార్టీలో కొనసాగుతున్నారు.



# మైహోమ్ సిమెంట్స్‌లో ప్రమాదం.. ఐదుగురి మృతి

సూర్యాపేట : మేళ్లచెరువు మైహోమ్ సిమెంట్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ప్రస్తుతం ఈ సిమెంట్ ఫ్యాక్టరీలో నూతనంగా ఓ యూనిట్‌ను నిర్మిస్తున్నారు. ఈ నూతన యూనిట్ - 4 వద్దే ప్రమాదం చోటు చేసుకుంది. 500 అడుగుల ఎత్తులో కాంక్రీట్ వర్క్ చేస్తుండగా హఠాత్తుగా లిఫ్ట్ కూలి కిందపడింది.

దీనికింద కాంట్రాక్ట్ కార్మికులు కొందరు చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం హుటాహుటిన స్థానిక ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులు ఉత్తరప్రదేశ్, బీహార్‌కు చెందిన వారుగా తెలుస్తోంది. ప్రమాదంపై మై హోమ్ యాజమాన్యం గోప్యత పాటిస్తోంది.

# అవిశ్వాస తీర్మానం పెట్టినా మాకు నష్టం లేదు



న్యూఢిల్లీ: లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలన్న ఇండియా కూటమి నిర్ణయంపై బీజేపీ ఎంపీ లక్ష్మణ్ స్పందించారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం పెట్టినా తమకు నష్టంలేదని అన్నారు. ప్రజలకు బీజేపీ నమ్మకం ఉందని తెలిపారు. మోడీ నాయకత్వాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. ఇండియా కూటమి ఎక్కువ కాలం ఉండదని ఎంపీ వ్యాఖ్యలు చేశారు. మణిపూర్ అంశంపై చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కేంద్ర హోం మంత్రి మణిపూర్ అంశంపై వివరణ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్డీఏ కూటమి చాలా విశ్వాసంతో ఉందని బీజేపీ ఎంపీ పేర్కొన్నారు. లక్ష్మణ్ ఇంకా మాట్లాడుతూ.. వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో అన్ని పార్టీల ముసుగు తొలగిపోతుందన్నారు. దొంగ నాటకాలు ఆడుతున్న బీఆర్ఎస్ పార్టీ.. కాంగ్రెస్‌కు బీజేపీకి సమాంతర దూరం పాటిస్తామని, ఏ కూటమితో సంబంధం లేదని అన్నారన్నారు. పార్లమెంట్ లోపల జరుగుతున్న వ్యవహారం చూస్తే కాంగ్రెస్ చెప్పుచేతల్లో బీఆర్ఎస్ ఎంపీలు ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ వాకౌట్ అంటే వాకౌట్, బై కాట్ అనే విధంగా బీఆర్ఎస్ వ్యవహరిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ నల్ల బ్యాడ్జీలు ధరిస్తే వీళ్ళు నల్ల బ్యాడ్జీలు ధరించడం పార్లమెంట్‌లో చూస్తున్నామన్నారు. పార్టీల వారిగా నోటీసులు ఇచ్చినప్పటికీ సభలో మాత్రం బీఆర్ఎస్ ఇండియా కూటమిలాగా వ్యవహరిస్తోందన్నారు. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీతో కలిసి బీఆర్ఎస్ పార్లమెంట్లో గాంధీ విగ్రహం ముందు కలిసి ధర్నాలు చేస్తున్నారని తెలిపారు. దొంగల ముఠా లాగా బీఆర్ఎస్ ఎంపీలు వ్యవహరిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజలకు బీఆర్ఎస్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# మణిపూర్ అల్లర్లను కంట్రోల్ చేయడం పెద్ద కష్టమేమీ కాదు.. కానీ

హైదరాబాద్: మయన్మార్ నుంచి ఆయుధాలతో మణిపూర్‌కు టెర్రరిస్టులు వస్తున్నారని సీపీఐ జాతీయ నేత నారాయణ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మణిపూర్‌లో అన్ని రకాల ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. సైనికుల కుటుంబాలను కూడా అత్యాచారం చేస్తున్నారన్నారు. మణిపూర్ ఘటనపై ప్రధాని మోడీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. మణిపూర్‌లో 54వేల ఎకరాలను అదానీకి ఇచ్చేశారని ఆరోపించారు. మణిపూర్ అల్లర్లను కంట్రోల్ చేయడం పెద్ద కష్టం కాదన్నారు. పార్లమెంట్‌లో వాస్తవ చర్చను పక్కదారి పట్టించేందుకు ఒక వీడియో విడుదల అయిందని.. పార్లమెంట్ ప్రారంభానికి ఒక రోజు ముందు వీడియో ఎవరు విడుదల చేశారని నిలదీశారు. మోడీ నాయకత్వంలోనే గుజరాత్‌లో అల్లర్లు అప్పుడు - ఇప్పుడు మళ్లీ మణిపూర్‌లో జరుగుతున్నాయన్నారు. మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని నారాయణ డిమాండ్ చేశారు.





# డివైడర్‌ను ఢీకొట్టి అంబులెన్స్ బోల్తా.. ఆపై ఆక్సిజన్ సిలిండర్ పేలి ధ్వంసం..

# తీవ్ర గాయాలతో డ్రైవర్ మృతి

వనస్థలిపురం: ఆస్పత్రిలో చికిత్స పొందిన రోగిని అతడి ఇంటి వద్ద వదిలిపెట్టి తిరిగి వస్తుండగా అంబులెన్స్ రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో అంబులెన్స్ డ్రైవర్ మహేశ్ (35) మృతిచెందాడు. నగరంలోని బీఎన్‌రెడ్డి నగర్ చౌరస్తాలో మంగళవారం తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన రోగిని అంబులెన్స్‌లో ఇబ్రహీంపట్నంలోని ఆయన ఇంటికి తీసుకెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా సాగర్ రహదారిపై బీఎన్ రెడ్డి చౌరస్తా వద్ద డివైడర్‌ను అంబులెన్స్ ఢీకొట్టింది. అతివేగంతో ఢీకొట్టడంతో వాహనం బోల్తాపడి డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో డ్రైవర్ అపస్మారకస్థితిలోకి వెళ్లాడు. అయితే అదే సమయంలో అంబులెన్స్‌లో ఉన్న ఆక్సిజన్ సిలిండర్ పేలింది. దీంతో అంబులెన్స్ ధ్వంసమైంది. ఈ క్రమంలో డ్రైవర్ మృతిచెందడంతో మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఘటన జరిగిన సమయంలో రోడ్డుపై ఇతర వాహనాలేవీ లేకపోవడంతో ఎవరికీ గాయాలు కాలేదు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఆప్ ఎంపీ సంజయ్ సింగ్‌కు మద్దతుగా పార్లమెంట్ ఆవరణలో బీఆర్ఎస్ ఎంపీల ధర్నా



న్యూఢిల్లీ: మణిపూర్ అంశంపై చర్చకు పట్టుబట్టి రాజ్యసభ నుంచి సస్పెండ్ అయిన ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్‌కు భారత రాష్ట్ర సమితి మద్దతు ప్రకటించింది. ఆయనకు మద్దతుగా పార్లమెంటు ఆవరణలో బీఆర్ఎస్ ఎంపీలు నామా నాగేశ్వర్‌రావు, సంతోష్ కుమార్, బడుగుల లింగయ్య యాదవ్, రజిత్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర ధర్నాకు దిగారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎంపీ సంజయ్ సింగ్‌ను సస్పెండ్ చేయడాన్ని నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. సస్పెన్షన్ ను తక్షణమే ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇది అప్రజాస్వామికమని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాగా, ఆప్ ఎంపీ ఆందోళనకు సంఘీభావంగా సోమవారం సాయంత్రం 6:30 గంటల నుంచి బీఆర్ఎస్ ఎంపీలు ధర్నాలో కూర్చున్న సంగతి తెలిసిందే. పార్లమెంట్‌లో ఇవాళ కూడా మళ్లీ మణిపూర్ అంశమే దద్దరిల్లింది. లోక్‌సభలో విపక్షాలు ఇవాళ ఉదయం ప్రశ్నోత్తరాలను అడ్డుకున్నాయి. మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండ గురించి చర్చించాలని డిమాండ్ చేశాయి. కానీ స్పీకర్ ఓం బిర్లా ఆ వాయిదా తీర్మానాలను కొట్టిపారేశారు. ప్రశ్నోత్తరాలను నిర్వహించేందుకు ఆయన సుముఖత వ్యక్తంచేశారు. అయితే ప్రశ్నోత్తరాలను విపక్ష సభ్యుల తమ నినాదాలతో అడ్డుకున్నారు. ఆందోళనలతో సమస్యలు పరిష్కారం కావని స్పీకర్ బిర్లా అన్నారు. సభ హుందాతనాన్ని కాపాడాలని ఆయన సభ్యుల్ని కోరారు. కానీ విపక్ష సభ్యులు నినాదాలను వెనక్కి తగ్గించలేదు. ప్రశ్నోత్తరాలను అడ్డుకోవడంతో ఆయన సభను మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా వేశారు. మణిపూర్ అంశంపై చర్చ చేపట్టాలని ఇవాళ బీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఎంపీ నామా నాగేశ్వర్‌రావు వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పడంతో పాటు సాధారణ పరిస్థితులు ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ కోరింది. మణిపూర్ ఘటనలపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది.

# బీసీల సమగ్రాభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి : మంత్రి గంగుల

హైదరాబాద్ : వెనుకబడిన వర్గాలు అన్నిరంగాల్లో అభ్యున్నతి సాధించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. మెరికల్లాంటి బీసీ విద్యార్థులు దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాలయాలు ఐఐటి, ఐఐఎం, సెంట్రల్ వర్సిటీలు సహా 200కు పైగా ఇనిస్టిట్యూషన్స్ లో ప్రవేశం పొందిన వారికి సంపూర్ణంగా ఫీజులను (ఆర్టీఎఫ్) చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొందన్నారు. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశంను ఆదేశించారు. గతంలో మన రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉండేదని, ఈ విద్యా సంవత్సరం నుంచి బీసీలకు అందజేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశం మేరకు అమలు చేస్తున్నామన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10వేల మంది బీసీ విధ్యార్థులకు లబ్ధి చేకూరుతుందని, ఇందుకోసం అదనంగా ఏటా 150కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తుందన్నారు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే అంతర్జాతీయంగా యూఎస్, యూకే, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో చదువుకునే బీసీ విద్యార్థులకు అందిస్తున్న ఓవర్సీస్ స్కాలర్షిప్పులతో పాటు రాష్ట్రంలోనూ ఫీజు రియంబర్‌మెంట్ చెల్లిస్తున్నామని, ఇక నుంచి దేశంలోని ప్రతిష్టాత్మక కాలేజీల్లోని బీసీ బిడ్డలకు సైతం పూర్తి ఫీజు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా బీసీ అభ్యున్నతికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.



# వరంగల్ జిల్లాలో భారీ వర్షం..ముంపు ప్రాంతాలను పరిశీలించిన మేయర్ సుధారాణి

వరంగల్ : రెండు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. జిల్లాలో 1868 ఎంఎం వర్షం కురిసింది. భారీ వర్షాలతో ముంపు ప్రాంతాల్లోని కాలనీల్లోకి వరద నీరు చేరింది. వరద ఉధృతికి పలుచోట్ల రహదారులు దెబ్బతిన్నాయి. వరంగల్-ఖమ్మం రహదారిపై పంథిని సమీపంలో ప్రధాన రహదారిపై వరద ప్రవాహం కొసాగుతుండటంతో భారీ వాహనాలు మినహా రాకపోకలు బంద్ అయ్యాయి. ఈ నేపథ్యంలో..వరంగల్‌లోని లోతట్టు ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులను నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రిజ్వాన్ భాషా తదితరులు మంగళవారం రిశీలించారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా సహాయ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.



# 30 ఏళ్ల మరువలేని జ్ఞాపకాలతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం...



మేడ్చల్ మల్కాజ్గిరి : జీవిత మజిలీలో ఎన్నో నూతన పరిచయాలు జరుగుతూనే ఉంటాయి.. కానీ బుడిబుడి అడుగులతో మొదలై, పదో తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితులను ఎన్నటికీ మరువలేమంటూ, అలియాబాద్ ప్రభుత్వ పాఠశాల 1992-93 విద్యా సంవత్సర పదో తరగతి విద్యార్థులు మరో మారు నిరూపించారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షామీర్పేట్ మండల పరిధి అలియాబాద్ గ్రామంలోనున్న అలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1992-93 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులంతా కలిసి, వారు పదో తరగతి చదివి 30 ఏళ్ల పూర్తయినప్పటికీ, వారి జ్ఞాపకాలు ఇంకా పదిలంగానే ఉన్నాయని చెప్పకనే చెబుతూ అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఇక ఈ పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి తూముకుంట మున్సిపాలిటీలో పరిధిలోనున్న అలంకృత రిసార్ట్స్ వేదికయింది. ఈ సమ్మేళనంలో ముఖ్యంగా వారికి విద్య బోధన చేసిన గురువులను సన్మానించి, రాబోవు తరాలకు గురువు పై ఎంత గౌరవం ఉండాలో చెప్పకనే చెప్పారు. ముఖ్యంగా సదరు విద్యార్థులతో 10 విద్య సంవత్సరాల పాటు ప్రత్యేక అనుబంధమున్న నాటి ఉపాధ్యాయుడు మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్ రెడ్డి సమ్మేళనంలో పాల్గొని తన విద్యార్థులతో అలనాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఇక సమ్మేళనంలో మాజీ ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు ఇన్నారెడ్డి, వాస కృష్ణ, సులోచన, దామోదర్, కేశ్వానాథ్ పాల్గొన్నారు. ముక్యంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అద్భుతంగా నిరవహించిన ఆర్గనైజర్లైనా దశరథ్, మురళి గౌడ్, సుధాకర్ రెడ్డి, నరేష్ గౌడ్, వేణుగోపాల్ రెడ్డి, రఘునాథ్ పంతులు, పెద్ద శ్రీనివాస్, రాములు, తుమ్మ గోపాల్, వెంకటేష్, విట్టల్, రాపోలు శ్యామల, కొండల్ రెడ్డి తోపాటుగా పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VISHWANATH V, Printed at Ratan Graphics D.No. 2-3-703/7, Ameerpet, Hyderabad - 500013 Telangana State and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State. Editor : V. VISHWANATH, M.A. Journalism
Rni Title Code No. TELTEL02115, Phone No. 8977598262, Email Id : garudavartha@gmail.com